## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 260 ఆదివారం, ఏప్రిల్ 20, 2025 ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




## రాష్ట్రంలో తొలిసారి నిర్మల్‌లో మహిళా కమాండోస్

45 రోజులపాటు మహిళా కానిస్టేబుళ్లకు కఠోర శిక్షణ

టీం శివంగిగా పేరు..

ప్రారంభించిన మంత్రి సీతక్క

నిర్మల్‌టౌన్: వివిధ రంగాల్లో మహిళా శక్తి భాగస్వామ్యం వేగంగా పెరుగుతున్నా.. కొన్ని కష్టతరమైన రంగాల్లో ఇప్పటికీ తక్కువగానే ఉన్నది. ముఖ్యంగా భద్రతా దళాలు, పోలీస్ విభాగాల్లో పురుషాధిక్యమే కొనసాగుతోంది. ఈ పరిస్థితిని మార్చే పనికి నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల పునాది వేశారు. త్రివిధ దళాల తరహాలో జిల్లాలో మహిళా కమాండోస్‌ను తయారు చేశారు. పురుషులకు దీటుగా మహిళా కానిస్టేబుళ్లకు కఠోర శిక్షణ ఇచ్చి మెరికల్లా తయారుచేశారు. వారికి 'టీం శివంగి'గా నామకరణం చేశారు.

**45 రోజుల శిక్షణ**

టీం శివంగి కానిస్టేబుళ్లకు 45 రోజులపాటు కఠోర శిక్షణ ఇచ్చారు. శారీరక దృఢత్వం, పరుగు పందేలు, వెర్టికల్ రోప్ క్లైంబింగ్, మనుగడ పద్ధతులు, పోరాట నైపుణ్యాలు, పేలుడు పదార్థాల నిర్వహణలో శిక్షణ,

(మిగతా 2వ పేజీలో)

# మన యువతకు జపాన్‌లో ఉద్యోగాలు!

సీఎం సమక్షంలో రెండు సంస్థలతో 'టామ్‌కామ్' ఒప్పందాలు

వచ్చే ఒకటి రెండేళ్లలో 500 ఉద్యోగాలకు అవకాశం

రాష్ట్రాభివృద్ధికి జపాన్‌లోని తెలుగువారు సహకరించాలన్న సీఎం రేవంత్

టోక్యోలో తెలుగు సమాఖ్య సమావేశానికి హాజరు



హైదరాబాద్: తెలంగాణలో నైపుణ్యం ఉన్న యువతకు జపాన్‌లో ఉద్యోగ అవకాశాల కల్పన దిశగా అక్కడి సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. జపాన్‌లో అధిక ఉద్యోగావకాశాలున్న రంగాలను గుర్తించి, ఆయా ఉద్యోగాలకు తెలంగాణ యువతను రాష్ట్ర ప్రభుత్వ సంస్థ 'తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్)' ద్వారా పంపించడానికి వీలుగా అక్కడి రెండు సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది. జపాన్‌కు చెందిన టెర్న్ (టీజీయూకే టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్), రాజ్ గ్రూప్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో టామ్‌కామ్ శనివారం ఈ ఒప్పందాలు కుదుర్చుకుంది. అంతకుముందు జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ నేతృత్వంలోని అధికారుల బృందం

(మిగతా 2వ పేజీలో)



## మిథున్‌రెడ్డిని 8 గంటలపాటు ప్రశ్నించిన సిట్ అధికారులు

ఏపీలో లిక్కర్ స్కాం ప్రకంపనలు

విచారణ ముమ్మరం చేసిన సిట్

మిథున్‌రెడ్డిని పలు కోణాల్లో ప్రశ్నించిన సిట్

ఏపీ మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణను వేగవంతం చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనుసరించిన మద్యం విధానం, ధరల నిర్ణయం, బ్రాండ్ల ఎంపిక, మద్యం సరఫరాదారులతో కుమ్మక్కు వంటి ఆరోపణలపై సిట్ దృష్టి సారించింది. ఈ క్రమంలో పలువురు కీలక వ్యక్తులను విచారిస్తోంది. ఈ క్రమంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి నేడు విజయవాడలోని సిట్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అధికారులు ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించారు. శనివారం ఉదయం సిట్ కార్యాలయానికి చేరుకున్న మిథున్ రెడ్డిని, అధికారులు దాదాపు ఎనిమిది గంటల పాటు విచారించారు. ఈ సుదీర్ఘ విచారణలో భాగంగా, మద్యం కుంభకోణానికి సంబంధించిన పలు కీలక అంశాలపై, ముఖ్యంగా కొన్ని డిస్టిలరీలకు అనుకూలంగా వ్యవహరించారన్న ఆరోపణలపై సిట్ అధికారులు ఆయన్ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా రాజ్ కసిరెడ్డికి చెందిన ఆదాన్ డిస్టిలరీ, డికార్ట్ నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ చేసిన కొనుగోళ్లు... రాజ్ కసిరెడ్డితోనూ, ఆయన అనుచరులు చాణక్యరాజ్, అవినాశ్ రెడ్డిలతో ఉన్న సంబంధాలపైనా మిథున్ రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించినట్టు తెలుస్తోంది. వారితో ఆర్థిక లావాదేవీలపైనా కూపీ లాగే ప్రయత్నం చేశారు. అయితే మిథున్ రెడ్డి కొన్ని ప్రశ్నలకే సమాధానం చెప్పినట్టు సమాచారం. విచారణ అనంతరం మిథున్ రెడ్డి నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి, దానిపై ఆయన సంతకాన్ని తీసుకున్నారు. కోర్టు ఆదేశాల మేరకు మిథున్ రెడ్డిని న్యాయవాది సమక్షంలో విచారించారు.

## 6 గంటల నిద్ర, 2 గంటల వ్యాయామం

ఇదే నా ఆరోగ్య రహస్యం: అమిత్ షా



న్యూఢిల్లీ: బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తన ఆరోగ్య రహస్యాన్ని వివరించారు. సరైన ఆహారం, రోజులో ఆరు గంటల నిద్ర, రెండు గంటలపాటు వ్యాయామం అనే సూత్రాలను తు.చ. తప్పక పాటించడం వల్లే ఫిట్‌గా ఉన్నట్లు వెల్లడించారు. లివర్ డే సందర్భంగా శనివారం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్‌లో జరిగిన కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడారు. 2020 నుంచి పాటిస్తున్న ఆరోగ్య సూత్రాల వల్లే బరువు తగ్గానన్నారు. 'కంటి నిండా నిద్ర, నీరు, సరైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం అనే నియమాలను పాటిస్తున్నా. వీటి ఫలితంగానే ఎలాంటి ఇంగ్లిష్ మందులను వాడాల్సిన అవసరం నాకు ఇప్పటివరకు రాలేదు. డయాబెటిస్ వంటి వ్యాధుల బారిన పడలేదు'అని ఆయన వివరించారు. నేటి యువతరం కూడా

(మిగతా 2వ పేజీలో)



## బీఆర్ఎస్ నేతల కోసమే ధరణి

నలుగురి స్వార్థం కోసం నాలుగు గోడల మధ్య రూపకల్పన

బీఆర్ఎస్ నేతల మాట వినలేదనే వీఆర్వో వ్యవస్థ రద్దు

ధరణిపై సదస్సులు పెట్టి ఉంటే నేతల వీపులు చింతపండయ్యేవి

అన్ని సమస్యలకు పరిష్కారంగానే భూ భారతి

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

గద్వాల జిల్లాలో ఉద్రిక్తతల మధ్య మంత్రి పర్యటన

నాగర్‌కర్నూల్/గద్వాల: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాలుగు గోడల మధ్య కూర్చొని, నలుగురి స్వార్థం కోసం రూపొందించిన చట్టమే ధరణి అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. శనివారం జోగుళాంబ గద్వాల జిల్లా ధరూరు, నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో భూ భూరుతిపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండానే

27న ఇంటిపార్టీ పండుగకు బస్సుల్లో బయలెల్లాలె

సమయానికి సభా ప్రాంగణానికి చేరుకోవాలె

కనీవినీ ఎరుగని విధంగా విజయవంతం చేయాలె

అనుమానం వద్దు.. ఎన్నికలు ఎప్పుడొచ్చినా

తుఫాను వేగంతో అధికారంలోకి వస్తం : కేటీఆర్

సనత్‌నగర్ నేతలతో సభ సన్నాహక సమావేశం



హైదరాబాద్, ఏప్రిల్ 19 : 'ఊరూరా.. వాడవాడలా గులాబీ జెండాలు ఎగరేసి హోరుగా నినదిస్తూ.. దిక్కులదిరేలా జై కొడుతూ ఈ నెల 27న ఇంటిపార్టీ ఆవిర్భావ సభకు దండులా కదంతొక్కాలె' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎక్కడైనా జెండా గద్దెలు లేకుంటే నిర్మించుకోవాలని, మరమ్మతులుంటే చేయించుకోవాలని

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండానే

సూచించారు. బస్సుల్లో బయలుదేరి సమయానికి సభా ప్రాంగణానికి చేరుకోవాలని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలతో బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ విజయవంతంపై శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలుగునాట 25 ఏండ్లు మనుగడ సాగించిన రెండు పార్టీల్లో బీఆర్ఎస్ ఒకటని చెప్పారు. ఇన్నేండ్ల ప్రస్థానంలో అనేక ఎత్తుపల్లాలు ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమ పంథాలో రాష్ట్రాన్ని సాధించిన ఘనత గులాబీ పార్టీకే దక్కిందని స్పష్టం చేశారు.

**అవమానాలను భరించి..**

నాడు కేసీఆర్ ఎన్నో ప్రతికూలతల మధ్య పార్టీని స్థాపించి, ఎన్నో ఎదురుదెబ్బలు తట్టుకొని, అనేక అవమానాలను భరించి రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ గుర్తుచేశారు. '2001లో మంత్రి పదవిని త్యజించి కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించిన సమయంలో ఆయన వెంట ఇంత బలగం లేదు. అంగ, అర్థ బలం లేదు. ఢిల్లీలో కాంగ్రెస్, బీజేపీ, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉన్నయి. తెలంగాణ కోసం ఎవరైనా కొట్లాడుతరా? లేదంటే గతంలో కాంగ్రెస్ నేతల మాదిరిగా రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల ఆకాంక్షను తాకట్టుపెడుతరా? అన్న అనేక అనుమానాలు ఉన్న రోజుల్లో కేసీఆర్ ఉద్యమాన్ని మొదలుపెట్టిండ్రు. బలమైన మూడు పార్టీలను ఎదిరించి ప్రత్యేక రాష్ట్ర పోరాటాన్ని సాగించిండ్రు. ప్రాణాలను పణంగా పెట్టి 2009 నవంబర్ 28న చేపట్టిన ఆమరణ దీక్షతోనే అప్పటి కాంగ్రెస్ సర్కారు తెలంగాణను ప్రకటించింది' అని ఉద్ఘాటించారు. ఒక్క నెత్తురు చుక్క కూడా చిందించకుండా ఉద్యమ పంథాలో సబ్బండ వర్గాలను ఏకం చేసి, ఆర్ఎస్ఎస్ నుంచి ఆర్ఎస్‌యూ దాకా సమీకరించి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని చెప్పారు. తర్వాత అధికారం చేపట్టి పదేండ్లలో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తుచేశారు. 'సాధించిన రాష్ట్రానికి సారథ్యం వహించే అదృష్టం మీకే దక్కింది' అని అప్పటి ప్రధాని మన్మోహన్, రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ ఆశీర్వదించారని గుర్తుచేశారు. గొప్ప అడ్మినిస్ట్రేటర్ అని అప్పటి కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ ప్రశంసించారని చెప్పారు. కానీ ఇక్కడి కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాత్రం అలాంటి మహానేతపై అభాండాలు వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

**ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండానే**

కాంగ్రెస్ నాయకులు, ఉద్యమంతో ఏమాత్రం సంబంధంలేని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ ఏర్పాటు ఘనత తమదిగా చెప్పుకోవడం విడ్డూరమని కేటీఆర్ పేర్కొన్నారు. '25 ఏండ్ల కిందట కొండా లక్ష్మణ్ బాపూజీ నిలయంలో ప్రస్థానం ప్రారంభించిన బీఆర్ఎస్.. 14 ఏండ్లు ఉద్యమ, పదేండ్లు అధికార పార్టీగా విజయవంతగా ముందుకు



సాగుతున్నది.. ఏడాదిన్నరగా ప్రతిపక్ష పాత్రలో అద్భుతంగా ప్రజల తరఫున పోరాడుతున్నది' అని గుర్తుచేశారు. ప్రజలు ఏ బాధ్యత అప్పగించినా అందులో ఇమిడిపోయి ప్రజాగొంతుకను వినిపిస్తున్న గులాబీ జెండానే ప్రజల గుండె ధైర్యమని వ్యాఖ్యానించారు.

**జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో చరిత్ర సృష్టించినం..**

2011లో జరిగిన జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో 150 డివిజన్లలో 99 గెలుచుకొని బీఆర్ఎస్ చరిత్ర సృష్టించిందని కేటీఆర్ గుర్తుచేశారు. '2018 అసెంబ్లీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసినం. 2020లో జరిగిన గ్రేటర్ ఎన్నికల్లో ఎవరి మద్దతు లేకుండానే విజయం సాధించినం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండానే రెపరెపలాడింది. హైదరాబాద్ ప్రజల ముందు బీజేపీ, కాంగ్రెస్ ఆటలు సాగలేదు. మాయమాటలు పనిచేయలేదు. అన్ని ఎన్నికల్లోనూ రికార్డు స్థాయిలో గెలుపునందుకున్నం. హైదరాబాద్‌లో ఏ పార్టీ బలంగా ఉన్నదంటే చిన్న పిల్లాగాడినడిగినా బీఆర్ఎస్సే అని చెప్తరు' అంటూ స్పష్టంచేశారు. డీలిమిటేషన్‌తో హైదరాబాద్ పరిధిలోనే సీట్లు ఎక్కువగా పెరిగే అవకాశం ఉన్నందున పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టాలని సూచించారు.

**సర్కారు దురాగతాలను ఎండగట్టాలె**

'హైదరాబాద్‌లో హైడ్రా, మూసీ, హెచ్‌సీయూ భూముల మసుగులో రేవంత్ సాగించిన అరాచకానికి అన్ని రంగాలు అతలాకుతలమైనయ్. రియల్ ఎస్టేట్ రంగం ముంబై, బెంగళూరులాంటి చోట్ల పుంజుకుంటే రేవంత్ చేతగానితనంతో హైదరాబాద్‌లో కుదేలైంది. నిర్మాణ రంగంతో పాటు అన్ని రంగాలు దెబ్బతిన్నయి. అన్ని వర్గాలు ఆగమైనయి' అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఈ సర్కారు దురాగతాలను బీఆర్ఎస్ శ్రేణులు ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పిచ్చి పనులతో ప్రజల్లో అసహ్యం పెరుగుతున్నదని, ఎన్నికలెప్పుడు వచ్చినా బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తంచేశారు.

# కాలేజీ భవనం పైనుంచి దూకి బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య



చిలుకూరు: తాను చదువు కుంటున్న కళా శాల భవనం పైనుంచి దూకి బీటెక్ విద్యార్థి ని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన శనివారం సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల పరి ధిలోని రామాపురం వద్ద గేట్ ఇంజనీరింగ్ కళాశాలలో చోటుచేసుకుంది. మంచి ర్యాల జిల్లా జైపూర్ మండలం పెగడప ల్లికి చెందిన లింగయ్య%–%లక్ష్మి దంపతుల కు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వీరిలో రెండో కుమార్తె కృష్ణవే ణి (21) గేట్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ (సీఎస్ఈ) థర్డ్ ఇయర్ చదువు తూ హాస్టల్‌లో ఉంటోంది. ఉగాది రోజు ఇంటికి వెళ్లిన కృష్ణవేణి.. తిరిగి శుక్రవారం రాత్రి తన తల్లి లక్ష్మితో కాలేజీ హాస్టల్‌కు వచ్చి ఆమెతో కలిసి నిద్రపోయింది. ఉదయం 6 :30 గంటల సమయంలో వాష్‌రూమ్‌కు వెళ్లి వస్తానని చెప్పి రూంలో నుంచి బయటకు వెళ్లి కళాశాల భవనంపైకి ఎక్కి అక్కడి నుంచి దూకింది. దీంతో కృష్ణవేణి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. తోటి విద్యార్థులు కళాశాల యాజమా న్యానికి, అధ్యాపకులకు తెలియజే యగా.. వారు పోలీసులకు సమాచారం అందించారు.

# ఢిల్లీలో కూలిన బహుళ అంతస్తుల భవనం

## 11 మంది మృతి, 11 మందికి గాయాలు



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఈశాన్య ఢిల్లీలోని శక్తి విహార్ ప్రాంతంలో శనివారం బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కుప్పకూలింది. ఈ ఘటనలో 11 మంది చనిపోగా, 11 మంది క్షతగాత్రులయ్యారు. ముస్తఫాబాద్‌లోని 20 ఏళ్లనాటి నాలుగంతస్తుల భవనం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా కూలి, శిథిలాల దిబ్బగా మారిపోయింది. శిథిలాల కింద పడి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆ భవన యజమాని తెహ్సీన్, ఆయన కుమారుడు, కోడలు, వారి ఆరేళ్లలోపు ముగ్గురు పిల్లలు, తెహ్సీన్ మరో కోడలు ఉన్నారు. ఆస్పత్రిలో చికిత్స అనంతరం కొందరిని డిశ్చార్జి చేశారు. వీరిలో తెహ్సీన్ మరో కుమారుడు చాంద్ కూడా ఉన్నారు. తెహ్సీన్ భార్య సహా 9 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటన సమయంలో ఆ భవనంలో 22 మంది ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులతోపాటు ఎన్‌డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలను ప్రారంభించారు.

**ప్రమాదకరమైన ఘటన**

ఘటనా ప్రాంతంలో సహాయక చర్యలను ఎన్‌డీఆర్ఎఫ్ డీఐజీ మొహ్సెన్ షాహిదీ పర్యవేక్షించారు. భవనాలు ఇలా ఆకస్మికంగా కూలడాన్ని సాంకేతికంగా తాము 'పాన్‌కేక్ కొల్లాప్స్'గా పిలుస్తుంటామన్నారు. 'ఇది ప్రమాదకరమైంది. ఇలాంటి సమయాల్లో బాధితులు ప్రాణాలతో బయటపడేందుకు అవకాశాలు చాలా తక్కువ. అయినప్పటికీ, సహాయక చర్యలు చురుగ్గా కొనసాగిస్తున్నాం'అని చెప్పారు. ఇరుకైన ప్రాంతం కావడంతో శిథిలాలను జాగ్రత్తగా తొలగించాల్సి వచ్చిందని వివరించారు. బాధితులందరినీ ముందుగా గురు తేజ్ బహదూర్ ఆస్పత్రికి తరలించామన్నారు.

**నిర్మాణ పనులే కారణమా?**

గ్రౌండ్ ఫ్లోర్‌లో కొత్తగా మూడు దుకాణాల నిర్మాణం కోసం చేపట్టిన పనులే ప్రమాదానికి కారణం కావచ్చని పోలీసులు తెలిపారు. కొన్నేళ్లుగా మురుగు నీరు భవనం గోడల్లోకి చొరబడుతుండటం వల్ల పగుళ్లతో బలహీనపడి ప్రమాదానికి దారి తీసినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో పరిసరాల్లో భూమి కంపించిందన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రమాదకరమైన స్థితిలో ఇటువంటి నాలుగైదు భవనాలున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. భవనం కుప్పకూలి పలువురు మృతి చెందడంపై సీఎం రేఖా గుప్తా విచారం వ్యక్తం చేశారు. ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తునకు ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# క్షేత్రస్థాయిలో బలోపేతంపై బీఎస్పీ దృష్టి

### ఘర్ వాపసీకి సిద్ధమైన బహిష్కృత నేతలు

### యూపీ అసెంబ్లీ ఎన్నికలపై మాయావతి గురి

న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీఎస్పీ అధినేత్రి మాయావతి రాజకీయ పావులు కదుపుతున్నారు. మరో రెండేళ్లలో జరగనున్న ఎన్నికల్లో ఈసారైనా కనీసం డబుల్ డిజిట్‌తో అసెంబ్లీలోకి అడుగుపెట్టాలన్నది ఆమె లక్ష్యంగా ఉంది. ఇందులో భాగంగా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ముఖ్యంగా ఘర్‌వాపసీ పై దృష్టి పెట్టారు. ఆకాశ్ ఆనంద్, నగీనా మాజీ ఎంపీ గిరీశ్ చంద్ర తిరిగి పార్టీలోకి వచ్చిన తర్వాత, పశ్చిమ యూపీ ప్రాంతానికి చెందిన పార్టీ మాజీ నాయకులను దారి లోకి తెచ్చుకునేందుకు వ్యూహ రచన చేస్తున్నారు. బీఎస్పీ నుంచి బహిష్కరణకు గురైన, బయటకు వెళ్లిన కొందరు నేతలు తిరిగి పార్టీలోకి వచ్చేందుకు సానుకూలత వ్యక్తం చేస్తున్నారు. ఇందులో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. వీరంతా తిరిగి పార్టీ ఛత్రం కిందికి వస్తే బీఎస్పీ క్షేత్రస్థాయిలో బలోపేతమవుతుందని ఆమె అంచనాగా ఉంది.

**ఒకప్పుడు ఘన చరిత్ర**

1984లో పార్టీ ఏర్పడినప్పటి నుంచి ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో తమదైన ముద్ర వేసుకున్న బీఎస్పీ ఇప్పుడు పతనావస్థలో ఉంది. 2007 అసెంబ్లీ ఎన్నికల్లో సంపూర్ణ మెజార్టీతో యూపీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి చరిత్ర సృష్టించిన మాయావతి...ఆ తర్వాత ఎన్నికల్లో అనుకున్న ఫలితాలను సాధించలేకపోయారు. 2009 సార్వత్రిక ఎన్నికల్లో యూపీలో 20 సీట్లు సాధించిన ఆ పార్టీ, 2014లో కనీసం ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. అయితే, 2019 ఎన్నికల్లో ఎస్పీ, ఆర్ఎల్‌డీతో కలిసి బరిలో దిగి 10 చోట్ల విజయం సాధించిన బీఎస్పీ 2024 ఎన్నికల్లో మాత్రం ఒక్క స్థానంలో కూడా జెండా ఎగురవేయలేకపోయింది. అంతేగాక 2012%–%2024 మధ్య జరిగిన మూడు అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ తన ఉనికిని సైతం చాటుకోలేక చతికిలపడింది.

**పాత నేతలకు తిరిగి బాధ్యతలు**

2012 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత బీఎస్పీకి క్షేత్రస్థాయిలో ప్రజల మద్దతు తగ్గిపోయిన నేపథ్యంలో, ఒక్కరొక్కరుగా పార్టీని వీడడం ప్రారంభించారు. కాగా పశ్చిమ యూపీ లో ఒకప్పుడు పార్టీకి అండగా నిలిచిన 15 మందికి పైగా మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, సీనియర్ నాయకుల్లో కొందరిని క్రమశిక్షణా రాహిత్యం కారణంతో మాయావతి పార్టీ నుంచి బహిష్కరించారు. మరికొందరు తమకు తాముగానే పార్టీని వీడారు. ఇప్పుడు వీరందరిపైనా బీఎస్పీ కన్నేసింది. అలాంటి కొందరు నేతలు పార్టీతో టచ్‌లో కూడా ఉన్నారు. అయితే, ఇటీవల అధినేత్రి మాయావతికి క్షమాపణ చెప్పిన తర్వాత మేనల్లుడు ఆకాశ్ ఆనంద్, ఆ తర్వాత మాజీ ఎంపీ గిరీశ్ చంద్ర తిరిగి పార్టీ కండువా కప్పుకున్నారు. వీరిలో గిరీశ్ చంద్రకు బిజ్నోర్, అమ్రోహా పార్టీ ఇన్‌ఛార్జ్‌గా అధినేత్రి బాధ్యతలు అప్పగించారు. అదే సమయంలో నాలుగు నెలల క్రితం పార్టీ నుంచి బహిష్కరణకు గురైన ప్రమోద్ నిరంకారిని రాంపూర్ జిల్లా అధ్యక్షుడిగా మళ్లీ నియమించారు.

# రాష్ట్రంలో తొలిసారి నిర్మల్‌లో మహిళా కమాండోస్

అధునాతన టెక్నాలజీతో కూడిన ఆయుధాల వినియోగం, వెపన్ హ్యాండ్లింగ్, ఫీల్డ్ సిగ్నల్స్, మ్యాప్ రీడింగ్, మ్యాప్ లేకుండా నావిగేట్ చేయడం, ఆకస్మిక వ్యూహాలు, శత్రువుల కదలికలు, అడవి సంకేతాలను చదవడం, నిఘా పద్ధతులు, ఆకస్మిక దాడి, ఎదురుదాడి కసరత్తులు, రహస్య స్థావరాలపై దాడులు చేయడం లాంటివి ఈ శిక్షణలో నేర్పించారు. ఈ శిక్షణ పొందినవారికి ఆయా విభాగాల్లో స్పెషల్ టీంలుగా నియమిస్తున్నారు.

**మంత్రి చేతుల మీదుగా ప్రారంభం**

శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి సీతక్క టీం శివంగిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎస్పీ జానకీ షర్మిల చేస్తున్న కృషిని అభినందించారు. మామడ చిట్టడవిలో తప్పిపోయిన నలుగురు మహిళలను వెతికి పట్టుకోవడంలో ఎస్పీ, సిబ్బంది పడ్డ కష్టాన్ని కొనియాడారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో కూడా ఇలాగే శివంగి టీంలు ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వాలని సూచించారు. శిక్షణలో కష్టంతో కాకుండా ఇష్టంగా నేర్చుకోవాలని తెలిపారు.

# మన యువతకు జపాన్‌లో ఉద్యోగాలు!

ఆ రెండు సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపింది. కాగా టెర్న్ గ్రూప్ టోక్యోలో ప్రాంతీయ కార్యాలయంతో పాటు సాఫ్ట్‌వేర్, ఇంజనీరింగ్, స్కిల్డ్ వర్కర్ రంగాలలో అంతర్జాతీయ స్థాయిలో నియామకాలు చేపడుతుంది. ఇక రాజ్ గ్రూప్ జపాన్‌లో పేరొందిన నర్సింగ్ కేర్ సంస్థ త్సుకుయి కార్పొరేషన్ లిమిటెడ్ భాగస్వామ్యంతో గతంలో టామ్‌కామ్‌తో కలిసి పని చేసింది. తాజా ఒప్పందంతో హెల్త్ కేర్ రంగంలో పాటు ఇతర రంగాల్లోనూ సహకారం విస్తరించనుంది. ఈ రెండు జపనీస్ సంస్థలు రాబోయే ఒకటి నుంచి రెండు సంవత్సరాలలో సుమారు 500 ఉద్యోగ అవకాశాలను తెలంగాణ యువతకు అందించనున్నాయి. హెల్త్‌కేర్, నర్సింగ్ రంగంలో 200 ఉద్యోగాలు, ఇంజనీరింగ్ రంగంలో (ఆటోమోటివ్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) 100 ఉద్యోగాలు, హాస్పిటాలిటీ రంగంలో 100 ఉద్యోగాలు, నిర్మాణ రంగంలో (సివిల్ ఇంజనీరింగ్, భవన నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సామగ్రి నిర్వహణ) 100 ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని ఆ సంస్థల ప్రతినిధులు వివరించారు.

**మూసీ ప్రక్షాళనకు అడ్డుపడుతున్నారు: సీఎం**

తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని, త్వరలోనే తెలంగాణలో డ్రైపోర్టు ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. టోక్యోలోని తెలుగు సమాఖ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామని, తాము రాష్ట్రంలో మూసీ నది ప్రక్షాళన చేయాలని భావిస్తుంటే కొందరు అడ్డుపడుతున్నారని చెప్పారు. నీరు మన సంస్కృతికి, అభివృద్ధికి ప్రతీక అని పేర్కొన్నారు. ఢిల్లీలో కాలుష్యంతో అన్ని సంస్థలకు సెలవులు ఇస్తున్న పరిస్థితి నెలకొందని, కేవలం కాలుష్యంతో ఢిల్లీ నగరం స్తంభించే పరిస్థితులు ఉత్పన్నం అవుతుంటే, అది చూసి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా? అని సీఎం ప్రశ్నించారు.

**మూసీ, మెట్రో, ట్రిపుల్ ఆర్ కీలకం**

'హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళన చేయాలని నేను చెబుతున్నా. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు తెలంగాణ పురోగతికి అత్యంత కీలకమైన అంశాలు. తెలంగాణలో పెట్టుబడులు పెరగాలి. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. తెలంగాణ అభివృద్ధిలో మీ అందరి సహకారం అవసరం. ఎవరికి చేతనైనంత వారు చేయగలిగితే ప్రపంచంతోనే మనం పోటీ పడొ చ్చు. మీ ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆ నందం ఏమిటో మీకు తెలుసు..' అని రేవంత్ అన్నారు.

# 6 గంటల నిద్ర, 2 గంటల వ్యాయామం

ఇటువంటి నియమాలను పాటించి, మరో 40%–%50 ఏళ్ల ఆయుర్దాయం పెంచుకోవాలని, దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. 'శారీరక ఆరోగ్యం కోసం రోజులో రెండు గంటలను వ్యాయామం కోసం కేటాయించండి, మెదడు ఆరోగ్యం కోసం ఆరుగంటలపాటు నిద్రపోండి. ఇది చాలా అవసరం. ఇదే నా అనుభవం'అని ఆయన పేర్కొన్నారు. అనంతరం, అమిత్ షా పాటిస్తున్న ఆరోగ్య సూత్రాలను ప్రధాని మోదీ ఎక్స్‌లో కొనియాడారు. 'ఆహారంలో నూనెలను తగ్గించుకోవడం వంటి చిన్నచిన్న మార్పులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఒబెసిటీపై అవగాహన కల్పిద్దాం. ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం'అంటూ ఆయన పిలుపునిచ్చారు.

# బీఆర్ఎస్ నేతల కోసమే ధరణి

బీఆర్ఎస్ నాయకులు చెప్పినట్లు చేయలేదని వీఆర్వో వ్యవస్థనే రద్దు చేశారని ఆరోపించారు. ఎప్పుడైనా, ఏ నియోజకవర్గంలోనైనా ధరణిపై సమావేశం పెట్టారా? అన్ని ప్రశ్నించారు. ఒకవేళ సమావేశం పెట్టి ఉంటే నాయకుల వీపులు చింతపండయ్యేవని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, వారి బంధువుల కోసమే ధరణి తెచ్చారని ఆరోపించారు. ధరణిలో రాత్రికి రాత్రే భూ యజమానుల పేర్లు మారిపోయేవని తెలిపారు. అన్ని సమస్యలకు పరిష్కారంగానే భూ భారతి చట్టం తెచ్చామని చెప్పారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేష్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మేఘారెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గద్వాల జిల్లా ధరూరు మండలంలో మంత్రి పర్యటన ఉద్రిక్తతలు, అలకల మధ్య సాగింది. అవగాహన సదస్సు పూర్తిగా అధికారిక కార్యక్రమం కావడంతో అధికారులు ప్రొటోకాల్ పాటించారు. దీంతో మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సభా వేదికపైకి రాకుండా దూరంగా ఉండిపోయారు. దీంతో వారి అనుచరులు ఆందోళనకు దిగారు. కాసేపు అక్కడే వేచి చూసిన సంపత్‌కుమార్ వేదికపైకి పిలవకపోవడంతో సభాప్రాంగణం నుంచి వెళ్లిపోయారు. సరిత అనుచరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తమ నాయకురాలిని ఇలా అవమానించడం ఏంటని మండిపడ్డారు. లోక్‌సభ సభ్యుడు మల్లురవితో వాగ్వివాదానికి దిగారు. దీంతో ఆయన వారిని సముదాయించారు. స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా సరిత, సంపత్‌కుమార్ వర్గీయులు నినాదాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందినట్లు చెబుతున్న ఎమ్మెల్యే.. ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో సభాముఖంగా ప్రకటించాలని నినాదాలు చేయడంతో సభలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆందోళన చేస్తున్న నాయకులు, కార్యకర్తలను పోలీసులు సభా ప్రాంగణానికి దూరంగా తీసుకెళ్లారు.

**హెలిప్యాడ్‌లో మంటలు:** మంత్రి పొంగులేటి పర్యటనలో చిన్న అపశ్రుతి చోటు చేసుకుంది. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వద్ద ఉన్న హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ ల్యాండింగ్ సిగ్నల్ కోసం స్మోక్ ఫైర్ చేసిన సమయంలో కింద ఉన్న ఎండు గడ్డికి మంటలు అంటుకున్నాయి. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. దీంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు.

# ఈ నెల 22న ఇంటర్ ఫలితాలు

హైదరాబాద్: ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఈనెల 22న విడుదల చేయనున్నట్లు తెలంగాణ ఇంటర్మీడియెట్ బోర్డు కార్యదర్శి ఎస్.కృష్ణ ఆదిత్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు విద్యాభ వన్‌లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ ఫలితాలను విడుదల చేస్తారు. కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా హాజరు కానున్నారు. విద్యార్థులు/తల్లి దండ్రులు ఫలితాల కోసం బోర్డు అధికారిక వెబ్‌సైట్ tgbie.cgg.gov.in ద్వారా ఫలితాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఐవీఆర్ పోర్టల్ 9240205555 ఫోన్‌నంబర్ ద్వారా ఫలితాలు తెలుసుకోవచ్చు.




## ఎమ్మెల్యే కశి రెడ్డి నారాయణ రెడ్డి ద్వారానే కల్వకుర్తి అభివృద్ధి
## గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బాణవత్ శంకర్ నాయక్

వెల్దండ,ఏప్రిల్,20(జనసముద్రం న్యూస్)

కల్వకుర్తి నియోజక వర్గ అభివృద్ధి ఎమ్మెల్యే కశి రెడ్డి నారాయణ రెడ్డి ద్వారనే సాధ్యమనిగిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బాణవత్శంకర్ నాయక్ పేర్కొన్నారు.శనివారం శంకర్ నాయ క్ విలేకరులతో మాట్లాడారు..అతి తక్కువ కాలంలోనే ఎమ్మెల్యే కల్వకుర్తి అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారని పేర్కొన్నారు.గిరిజన తండాల్లో అభివృద్ధి కోసం పని చేస్తున్నారని అన్నారు.భూములు కోల్పోయిన రైతు లకు నష్ట పరిహారం అందజే సారని అన్నారు.గ్రామీణ రోడ్లను బీటీ రోడ్లు గా మార్చడానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు.కల్వకుర్తి ఆమనగల్ కేంద్రాలలో ప్రభుత్వ ఆసుపత్రుల స్థాయి ని పెంచడానికి కృషి చేశారని అన్నారు. ఎంతో మంది పేదవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటు న్నారని అన్నారు. రైతులకు స్పింక్లర్ లు అందజే స్తున్నారని తెలి పారు.కోట్ల రూపాయలతో గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టారని పేర్కొన్నారు.




## టెట్ అభ్యర్థులకు ఉచిత ఆన్ లైన్ యాప్ ఆవిష్కరణ.

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఏప్రిల్ 19

కరీంనగర్ లో డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో తెలంగాణలో టెట్ పరీక్ష కోసం స్టేట్ ఫేమ్ ఫ్యాకల్టీ చే రూపొందించిన ఆన్లైన్ క్లాసెస్ కు సంబంధించిన విన్నర్స్ ఆన్లైన్ ఆప్ ను టెట్ అభ్యర్థుల కోసం ఉచితంగా ప్రారంభించడం జరిగింది. ఈ విన్నర్స్ ఆన్లైన్ ఆప్ రాష్ట్రస్థాయిలో టీచింగ్ చేసే నిపుణుల చేత క్లాసులు చెప్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో 33 జిల్లాల్లో గల టెట్ అభ్యర్థులు ఈ ఆప్ ద్వారా 80 లక్షల విలువ చేసే క్లాసులు ఉచితంగా విని సద్వినియోగపరచుకోవాలని అదేవిధంగా అభ్యర్థుల సందేహాలకు సబ్జెక్టు నిపుణులు ఆన్లైన్లో అందుబాటులో ఉంటారని తెలియజేశారు.ఈ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని ఎన్నిసార్లయినా,ఎక్కడినుండయినా క్లాసులు వినొచ్చని తెలిపారు .తాను ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓడిపోయినప్పటికీ నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాడుతానని, నిరుద్యోగులకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీం ప్రసన్న హరికృష్ణ సభ్యులు , టెట్ అభ్యర్థులు మరియు మీడియా మిత్రులు పాల్గొన్నారు.



## మంత్రి తుమ్మలను కలిసిన చిన్న శెట్టి యుగంధర్

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిన్న శెట్టి యుగంధర్ కలిశారు. దమ్మపేట శివాలయం ఎదురుగా ఉన్న వంతెనను తొలగించి నూతన బ్రిడ్జిని నిర్మించాలని మంత్రి తుమ్మలను కోరారు. వెంటనే స్పందించిన ఆయన ఆర్ %డ%బి ఈ ఈ లకు ఫోన్ చేసి ఎస్టిమేషన్ వేయాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## పలువురిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు జూపల్లి

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. అశ్వరావుపేట పట్టణానికి చెందిన దండ బత్తుల నరేష్. ఇటీవల అనారోగ్యంతో ఖమ్మం హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మరియు పేరాయి గూడెం గ్రామానికి చెందిన నార్లపాటి సూరిబాబు ని నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ హాస్పిటల్ వద్దకు వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్యం పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మింద హరిబాబు.ఆకులు శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోల సమావేశం

### ప్రధానోపాధ్యాయురాలు కుమారి మేఘనకు పలువురి ప్రశంసలు



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఏప్రిల్ 19

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (హై స్కూల్) ఆవరణలోని ప్రాథమిక పాఠశాల యందు శనివారం రోజున ఐదో తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశంజరిగింది. ఈ సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి శనిగరపు మేఘన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా, మాదుగుల ఫ్రాన్సిస్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ వేల్పుల రత్నం, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, స్థానిక పాత్రికేయుడు కేసరి. మధుకర్ రావు, పాఠశాల హిందీ స్కూల్ అసిస్టెంట్ మంగళపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథి మాదుగుల ఫ్రాన్సిస్ మాట్లాడుతూ... క్రమశిక్షణ తో పాటు సక్రమమైన విద్యను విద్యార్థులు అభ్యసించాలని చక్కటి విద్యతో విద్యావంతులు కావాలని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు కుమారి మేఘన ఈ పాఠశాలలో పనిచేయడం విద్యార్థుల అదృష్టమని, అలాగే మేఘన కూడా మంచి విద్యాబోధనతో, అంకుటీత దీక్షతో నాణ్యమైన విద్యను నాలుగో తరగతి, కొత్తగా ఐదో తరగతి విద్యార్థులకు బోధించిందని ,ఇంకా విద్యాబోధన చేస్తూ, వృత్తిలో మేఘన రాణించాలని, అంచెలంచెలుగా ఆమె ఎదగాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆశీర్వదించారు. మరో అతిథి అయిన రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ వేల్పుల రత్నం మాట్లాడుతూ... ప్రధానోపాధ్యాయురాలు అయినా కుమారి శనిగరపు మేఘన ఈ పాఠశాలలో కొత్తగా ఉద్యోగంలో చేరి ఒక కొత్త ఆలోచనతోటి ఐదవ తరగతి పిల్లలు పరీక్షలు రాసిన తర్వాత వారు మళ్ళీ ఆరో తరగతి చదవాలి కాబట్టి ఐదవ తరగతి విద్యార్థులకు పాఠశాల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ప్రధానోపాధ్యాయురాలు మేఘనను కొనియాడారు. ఇంకా మేఘన సరికొత్త కార్యక్రమాలు, కొత్త విషయాలతో భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో చేయాలని పాఠశాల అభివృద్ధికి, సరైన విద్యను విద్యార్థులకు అందించడం కోసం మా యొక్క సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మేఘన మొదటి పోస్టింగ్ హుజురాబాద్ ప్రాథమిక పాఠశాలకు కావడం చాలా సంతోషమని వేల్పుల రత్నం తెలిపారు

# మోడీ జి ని తిట్టిన వారిని అరెస్టు చేయాలి

### -బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్




యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.19)జనసముద్రం న్యూస్ భువనగిరి:-భారతీయ జనతా యూవమోర్చ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీపై,కేంద్ర హోంశాఖ మంత్రి అమీషాని, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిపై తీవ్రంగా అవమానకరమైన అసభ్య పదజాలం ఉపయోగించి మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు అద్దంకి దయాకర్ మరియు అంజన్ కుమార్ యాదవ్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న మోడీని,అమిత్ షా ని దొంగలు కేడీలు అనడం భారత ప్రధానమంత్రి పరువును దెబ్బతీసేలా ఉన్నాయి.ప్రజలను రెచ్చగొట్టేలా ఉన్నాయి.ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకాన్ని దెబ్బతీసే ప్రయత్నంగా ఉన్నాయి.కాబట్టి వెంటనే అరెస్ట్ చెయ్యాలి అన్నారు.కాంగ్రెస్ కార్య కర్తలు తమ ఇష్టం వచ్చినట్టుగా వివరిస్తూ భారత రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా వివరిస్తున్నారు. వాళ్ళ పార్టీ అధినేతలు అయినటువంటి వారిపై కేసులు పెడితే న్యాయం కోసం కొట్లాడాన్ని న్యాయపరంగా కొట్లాడండి కానీ,నోటికొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదు.మేము ప్రతి దాడులకు దిగామనుకో బిడ్డల్లారా మీరు తోక ముడుచుకొని పోవాలి.స్వతంత్ర ఉద్యమంలో బిజెపి పాల్గొన్నదా అని అడుగుతుర్రు.స్వతంత్రం వచ్చినప్పుడు బిజెపి పార్టీ ఉందా లేనప్పుడు ఉద్యమంలో పాల్గొంటుంది.కుక్కలు మొత్తుకున్నట్టు మొత్తుకోవడం మంచిది కాదు.ఆలోచించండి ఆలోచించి మాట్లాడండి.లేదనుకో కాంగ్రెస్ బిడ్డల్లారా ఖబర్దార్ దాడికి ప్రతి దాడులు ఉంటాయి అని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రత్నపురం బలరాం,జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి,సూర్వి శ్రీనివాస్,నీలం రమేష్,కోళ్ల బిక్షపతి,మేడి కొటేష్,బట్టు క్రాంతి,కనుకుంట్ల రమేష్,కొలిచిలిమా మల్లికార్జున్,రాళ్లబండి కృష్ణ చారి ,కట్కమోజు ఉషాకిరణ్, దాసరి స్వామి,పెంటపోయిన నాగరాజు,తాడూరు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్,గంజాయికి వ్యతిరేకంగా యువతను చైతన్యం చేస్తున్న డివైఎఫ్ఐ పాత్ర ఆదర్శవంతమైంది

**యువతి,యువకుల చైతన్యం కోసం మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలి**

**-భువనగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి సంతోష్ కుమార్**

**-డాక్టర్ ఎడ్ల అనిల్ కుమార్ రెడ్డి**






యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.19)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-డ్రగ్స్ గంజాయికి,ఆన్లైన్ బెట్టింగులకు వ్యతిరేకంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్యా డివైఎఫ్ఐ నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్ర అభినందనీయంగా ఉందని ఇలాంటి సైకిల్ యాత్రను మరిన్ని నిర్వహించాలని భువనగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.సంతోష్ కుమార్,డాక్టర్ ఎడ్ల అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం రోజున ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ కుకుట్ల శివాని అధ్యక్షతన జరిగిన యువ చైతన్య సైకిల్ యాత్ర సభలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో అనేకమంది డ్రగ్స్ గంజాయికి బానిసలుగా మారి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని,అదేవిధంగా ఆన్లైన్ బెట్టింగ్లకు అలవాటు పడి కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్నారని ఇలాంటి పరిస్థితులలో డివైఎఫ్ఐ యువజన సంఘం ఇంత మంచి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని వారు కొనియాడారు.గ్రామాల్లో యువకులు ఖాళీ సమయాలలో ఉపాధి కోసం విద్యపై దృష్టి పెట్టి జీవిత లక్ష్యాన్ని చేరుకునే విధంగా కృషి ఉండాలి తప్ప మాదకద్రవ్యాలకు చెడు వ్యసనాలకు బానిసలుగా మారకూడదని వారు పిలుపు నిచ్చారు.డివైఎఫ్ఐ యువజన సంఘం చేస్తున్న కృషిని జిల్లావ్యాప్తంగా విస్తరిస్తే మరింత యువతకు ఉపయోగం జరిగే అవకాశం ఉంటుందని మా వైపు నుండి అన్ని రకాల సహకారం ఉంటుందని వారు పిలుపునిచ్చారు.వీరితోపాటు యాత్రకు సంఘీభావంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ మాట్లాడుతూ యువతను చైతన్యం చేసే యాత్రలు రాజకీయ పార్టీలు తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు.అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి తీసుకోవడం వల్ల అనేక రకాలుగా ఆరోగ్యం దెబ్బతిని కేసుల పాలు అయితే చట్టాలు కఠినంగా ఉన్నాయని,వ్యసనాలకు యువతి యువకులు లోను కావద్దని కోరారు.అదేవిధంగా సభలో గ్రామ మాజీ సర్పంచ్ మాకోల సత్యం,మాజీ ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ,కాంగ్రెస్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్,సైకిల్ యాత్ర బృంద దానికి నాయకత్వం వహిస్తున్న గడ్డం వెంకటేష్,పల్లె మధు కృష్ణ,కవిడే సురేష్,బందారు శ్రవణ్,దుబ్బాక జగన్,ఎండి సోహెల్,జోకు మహేష్,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,శ్రీమన్,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్,ఎండి.సలీం,జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నర్సింహ,రజక సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్,సిపిఎం శాఖ కార్యదర్శి కుకుట్ల కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కూకుట్ల చొక్కాకుమారి,ఐద్వా మండల కమిటీ సభ్యురాలు కొండ హైమావతి, యువజన సంఘం నాయకులు సాజిద్,నేహాల్ తోపాటు గ్రామ యువత,ప్రజలు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట మండలంలో ఎమ్మెల్యే జారె విస్తృత పర్యటన



జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.అశ్వారావుపేట మండలలో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి విద్యా ప్రమాణాలు మెరుగు పరచడం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ బడిబాట కార్యక్రమంలో భాగం గా పలు గ్రామపంచాయతీలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో ఆయా పాఠశాలల్లో కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి ఇందిరా బడిబాట కార్యక్రమం నిర్వహించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మన పిల్లల భవిష్యత్తును నిర్మించేందుకు ప్రారంభమైన ఒక మార్గమనీ అశ్వరావుపేట నియోజకవర్గం లో ప్రతి పాఠశాలలో ఉన్న సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటున్నాను న్నారు. అదనపు తరగతి గదులు తాగునీటి ట్యాంకులు. వంటి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని విద్యార్థులు చక్కటి వాతావరణం లో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశయంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పోషణ పక్షం కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు విద్యార్థులకు అక్షరాభ్యాసాలు వారి చేతుల మీదుగా నిర్వహించారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను పరా మర్శించి మెరుగైన వైద్యం అందిస్తానని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ,మండల స్పెషల్ ఆఫీసర్ డీర్ ప్రదీప్ కుమార్, ఆర్ ఐ పద్మావతి , ఎంఈఓ ప్రసాద్ , పిఆర్ ఏ ఈ అక్షిత , ఇరిగేషన్ డిఈ ల్.కృష్ణ గారు,ఏఈ కృష్ణ తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోమవరపు నాగ కిషోర్. సూరపునేని ఫణి. నార్లపాటి అశోక్. బాబి. గ్రామ కమిటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ని కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.19)

జనసముద్రం న్యూస్ భువనగిరి:-తెలంగాణ భవన్లో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసి ఈ నెల 27 వ తేదీన వరంగల్ ఎలకతుర్తి లో జరుగు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ మరియు భువనగిరి నియోజకవర్గం నుండి జన సమీకరణ గురించి చర్చించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి.



## వరి కోనుగోలు కేంద్రాలు ప్రారంభించిన మార్కేట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి మండలం లోని గుమ్లపూర్ గ్రామంలో ఐకేపీ సెంటర్, డిసిఎంఎస్ (నాబార్డ్) ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కోనుగోలు కేంద్రాలను చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం గారి ఆదేశాల మేరకు చొప్పదండి వ్యవసాయ మార్కేట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కోనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దు అని రైతులకు గిట్టుబాటు ధర కలిపించడమే కాకుండా మన ప్రజా ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తు మన రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వం కాబట్టి రైతుల మేలు గురించి మరియు రైతులను రాజును చేసే ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కాబట్టి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నియోజక వర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొలపూరి శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మి నారాయణ, ఓదెలు, గుమ్లాపూర్ ఎఫ్పివో ఛైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ఐకేపీ సెంటర్ ఇన్చార్జి లక్ష్మణ్ రఘుపతి రెడ్డి, కొలాపూరి హన్మంతు, లింగాల నందు, మండల మల్లేశం, బి.రాజశేఖర్, కర్షకర్ రైతులు పాల్గొన్నారు





## బిఆర్ఎస్వి పాదయాత్ర నిర్వహించినందుకు అభినందనలు తెలిపిన కేటీఆర్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.19)

జనసముద్రం న్యూస్ బీబీనగర్:-హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుని బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఒగ్గు శివకుమార్,భువనగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి.మున్నా,కడెం కిరణ్ కుమార్,బిఆర్ఎస్వి బీబీనగర్ మండల అధ్యక్షులు పచ్చిమట్ల వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.19) జన సముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల ఉపాధ్యాయురాలు విజేత కేతిరెడ్డి కి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి పాఠశాల విద్యార్థులకు బయోలాజి సబ్జెక్ట్ చెప్తూ పిల్లలకు ఉన్నత విద్య అందించినందుకు గాను వారికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం మాజీ కౌన్సిలర్ కడుపుల మల్లేష్,మాజీ వార్డు సభ్యులు వెంకటరమణ,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు,మైనార్టీ అధ్యక్షుడు ఫరూక్,నాయకులు సిరాజ్,నర్సింగ్ రావు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన తుంగతుర్తి రవి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.19)జనసముద్రం న్యూస్ పీర్జాదిగూడ:-ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ వ్యక్తిగత సహాయకులు ధరవత్ చిరంజీవి - దివ్య ల వివాహ రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఈ వేడుకలో పాల్గొని,నూతన దంపతులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.ముఖ్యంగా పార్టీ నాయకులు మజర్,నాగరాజు,మహేష్ తో పాటు ఆర్ వి టీం సభ్యులు నరేష్, తిరిపి ,శ్రీకాంత్, శ్రీనివాస్, శివశంకర్ తదితరులు హాజరై,నూతన దంపతులను ఆశీర్వదించారు.

# హుజురాబాదులో పురపాలక సంఘం ఆద్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్

### స్వచ్ఛ హుజురాబాద్ గా మార్చాలి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఏప్రిల్ 19

హుజురాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని జమ్మికుంట రోడ్డులోని సాయి రూపా ఫంక్షన్ హాలులో నేడు తడి, పొడి చెత్తపై సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటుతూ వివిధ రకాల ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు , రెండవ బహుమతిని ఏంజెపిటి సైదాపూర్ విద్యార్థులు , మూడవ బహుమతిని జడ్పీహెచ్ ఎస్ పెద్ద పాపయ్యపల్లి విద్యార్థులు గెలుచుకున్నారు. అలాగే నాలుగో బహుమతి శ్రీ కాకతీయ హై స్కూల్ విద్యార్థులకు , ఐదో బహుమతి విద్యార్థులకు , ఆరో బహుమతి నెక్స్ట్ జెన్ హైస్కూల్ విద్యార్థులు , ఏడవ బహుమతి హుజురాబాద్ విద్యార్థులకు లభించాయి.అంతేకాకుండా, హుజురాబాద్ పురపాలక సంఘంలోని పారిశుద్ధ్య విభాగంలో విశేషంగా సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులు ఆర్. లక్ష్మీ, బోరుగాల రేణుక, మోరె అంజయ్య , కె. కుమార్‌లను షీల్డులతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి, వరంగల్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజినల్ డైరెక్టర్ కం అప్పిలేట్ కమిషనర్ శ్రీ షాహిద్ మసూద్, కరీంనగర్ మెప్మా పిడి, ఎం వి ఐ, వివిధ ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు, పురపాలక సంఘ సిబ్బంది, మెప్మా ఆర్పీలు, పురపాలక సంఘ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం స్వచ్ఛ హుజురాబాద్ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి దోహదపడుతుందని కమిషనర్ తెలిపారు.

# మంత్రి కి వినతి పత్రం అందించిన బయ్యారం సింగిల్ విండో చైర్మన్.

### ఊరుకుంట చెరువును మినీ ట్యాంక్ బండ చేయుటకు మంత్రిని కలిసిన భూక్యప్రవీణ్.



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19 మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట గ్రామల మధ్యలో ఉన్న ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరు చేయాలని ఇల్లందు శాసనసభ్యులు గౌరవ శ్రీ కోరం కనకయ్య గారు రాసిచ్చిన సిఫారస్ లేఖను మన రాష్ట్ర పౌరసరఫరాల%ఢ% నీటిపారుదల శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ఈరోజు మన బయ్యారం సింగిల్ విండో చైర్మన్ శ్రీ మూల మధుకర్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ భూక్యా ప్రవీణ్ నాయక్ గారు అందించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ సర్వే నెంబర్ 62 లో సుమారు 4.33 గుంటల విస్తీర్ణం గల ఊరకుంట చెరువును పూడిక తీయడం వల్ల గ్రామాలలో గ్రౌండ్ వాటర్ పెరిగి మంచి నీళ్ల కొరతా తిరుతుందని, మృత్యుకారులకు చాపల పెంపకం పెరిగి లాభదాయకంగా ఉంటుందని, సుందరీకరణ పనులు చేయటం వల్ల గ్రామాల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు అలాగే ఊరకుంట చుట్టు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం వలన వృద్ధులకు, అనారోగ్య సమస్యలు ఉన్నవారికి వాకింగ్ చేయుటకు అందుబాటులో ఉంటుందని అంతేకాకుండా నేషనల్ హైవే నిర్మాణ పనులు జరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఆదివారం నిర్వహించుకునే సంత కూడా వాకింగ్ ట్రాక్ పై నిర్వహించుకోవచ్చని దాంతో ఊరకుంట చెరువు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు..

# ఘనంగా తన పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 20

కూకట్ పల్లి ముద్దుబిడ్డ స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు తనయుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకలు వారి నివాసం వద్ద వారి అభిమానులు పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్ పాల్గొని రాజేశ్వరరావు ని సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కేక్ కట్ చేయించారు, పాత్రికేయ మిత్రుల కోసం వడ్డేపల్లి రాజేశ్వరరావు పెద్ద మనసు చేసుకొని వారి అభ్యున్నతకి పాటుపడుతూ సంక్షేమ నిధి కోటి రూపాయలు ప్రకటించి శనివారం రోజున తన పుట్టినరోజు సందర్భంగా 25 లక్షల రూపాయలు చెక్కు ఈటల రాజేందర్ చేతుల మీదుగా జర్నలిస్టు మిత్రులకు రాజేశ్వరరావు అందజేశారు, తదనంతరం రాజేశ్వరరావు జన్మదిన పురస్కరించు కొని కూకట్పల్లి స్వచ్ఛభారత్ కన్వీనర్ గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ఈటల రాజేందర్ మరియు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని జిహెచ్ఎంసి మహిళా సిబ్బందికి దుప్పట్లు అందజేశారు, అమోర్ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య పరీక్ష మరియు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసేటువంటి దాతలను అభినందించారు మరియు పేద మధ్యతరగతి నిరుపేద మహిళలకు టైలరింగ్ లో శిక్షణ పొందినటువంటి మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా మహిళలకు రాజేశ్వరరావు అందజేశారు. విద్యార్థులకు పేద మహిళలకు నిరుపేదలకు అండగా నిలుస్తూ నాయకుడిగా అందరివాడుగా వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడని,ఆ భగవంతుడు రాజేశ్వరరావు కి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారి కుటుంబాన్ని ఆ భగవంతుడు చల్లగా చూడాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంఘాల నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాలు, యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, పాత్రికేయ మిత్రులు, జిహెచ్ఎంసి సిబ్బంది, వివిఎస్ఆర్ మరియు విఆర్ఆర్ అభిమాన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి విషయంలో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలో గత రెండు రోజుల క్రితం కేపీహెచ్బీ డివిజన్ కు సంబంధించిన ప్రజలు మంచినీరు సరిగా రావడం లేదని నీటి కొరతతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అలాగని మోటార్ల సహాయంతో నీరు తీసుకుంటున్నా కేసులు పెట్టి మోటార్లు ఎత్తుకుపోతున్నారని అధికారులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నేపద్యంలో శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కెపిహెచ్బి ఒకటవ ఫేస్ రెండవ లైన్ ధనలక్ష్మి సెంటర్ వద్ద హెచ్ ఐ జి ఈ డబ్ల్యూ ఎస్ గృహ సముదాయాల ప్రాంతంలో నీటి సరఫరా ఏ విధంగా జరుగుతుందో ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి వెళ్లారు.. స్థానిక ప్రజలు గత పది ఏళ్ల కాలంలో ఇంత నీటి కొరత ఎప్పుడు రాలేదని, అంతేకాకుండా కలుషిత నీరు వచ్చి చేరుతుందని.. మోటర్లు సాయంతో నీరు తీసుకుంటున్న అవి కూడా తీసుకెళ్లిపోయి.. అక్రమంగా తమపై కేసులు పెడుతున్నారని.. ఇలాగైతే ఏ విధంగా బతికేదని వాపోయారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వాటర్ అధికారుల తో మాట్లాడి సాధారణ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగనివ్వద్దని.. గత పది ఏళ్ల కాలంలో ఎప్పుడు ఇలాంటి నీటి కొరత లేదని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్లే నీటి కొరత ఏర్పడుతుందని ఎక్కడి కక్కడ నగరంలో చెరువులను ఎండగట్టి భూగర్భ జలాలు ఇంకిపోయేలా చేశారని.. హైదరాబాద్ నగర ప్రాముఖ్యత దిగజారిపోయిందని.. అంతేకాకుండా కెపిహెచ్బి కి నీటి నిలువ కోసం లక్షల గ్యాలన్లతో నీటి ట్యాంకు నిర్మించామని గతంలో ఎంతో పొదుపుగా నీటిని వాడుకుంటూ ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునేవారుమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన విధానం తెలియడం లేదని ..దీంతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు.. ప్రజలకు ఇబ్బంది కలిగిన ఎడల ఊరుకునే ప్రసక్తే లేదని ... ఏదైనా ఇబ్బంది కలిగించిన నీటి సరఫరా కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.. హైదరాబాద్ మహానగరంలో ఒకప్పుడు బిందెలతో నీటి కోసం యుద్ధాలు జరిగేవని నేడు అదే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా.. బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాటర్ వర్క్స్ అధికారులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# రన్ ఫర్ జీసస్-2025 విజయవంతం




మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఏప్రిల్.19) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-ఆరాధన టీవి సౌజన్యంతో ఘట్కేసర్ పాస్టర్స్ ఫెలోషిప్ (పీసీ డబ్ల్యూ ఏ జి ఎం) ఆధ్వర్యములో శనివారం రోజున ఉదయం ఆరు నుండి 11 గంటల వరకు రన్ ఫర్ జీసస్-2025 కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఘట్కేసర్ గాస్పల్ లోకల్ చర్చ్ వద్ద బిషప్ విల్సన్ సింగం,స్థానిక మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు గౌడ్ జెండా ఊపి రన్ ఫర్ జీసస్ ర్యాలీ ప్రారంభించారు. ఘట్కేసర్ లో ప్రారంభమైన ఈ ర్యాలీ రాజీవ్ గృహకల్ప, అన్నోజిగూడ,జోడిమెట్ల,చౌదరి గూడ,నారపల్లి,పోచారం, సింగపూర్ టౌన్ షిప్ మీదుగా ఎమెరాల్డ్ హైట్స్ వద్ద గల క్రీస్తు జ్ఞాన మందిరం వరకు రన్ ఫర్ జీసస్ అనే నినాదాలతో హోరెత్తించారు. యేసు క్రీస్తు మరణ పునరుత్థానాలను గురించి,గుడ్ ఫ్రైడే ఈస్టర్ పర్వదినాల ప్రాముఖ్యతను గురించి పాస్టర్లు వివరించారు.రన్ ఫర్ జీసస్ కార్యక్రమం శాంతియుతంగా విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో క్రైస్తవ నాయకులు కృపానిధి,కాపు కుమార్,సురేందర్ పాల్,ప్రభాకర్,డేవిడ్ సన్,జాషువా,జీవన్,నక్షత్రమ్మ,విక్టర్ ఇమ్మానుయేల్, యూత్ వింగ్ నాయకులు డేవిడ్ లివింగ్ స్టన్,అభిషేక్ తదితర నాయకులు, పాస్టర్లు, వంద లాదిమంది క్రైస్తవులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఘట్కేసర్,పోచారం పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చైతన్య

యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.19)జనసముద్రం న్యూస్ తుర్కపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి,ఐకేపీ అధికారులు,గ్రామ శాఖ అధ్యక్షులు శివరాంలు,యువ నాయకులు రామ్ మోహన్ రెడ్డి,సంఘ బంధం అధ్యక్షురాలు,వీబీకే,పంచాయతీ కార్యదర్శి,ఏఈఓ,కాంగ్రెస్ నాయకులు నర్సింహా రెడ్డి,రైతులు,వివిధ పార్టీ నాయకులు,మహిళలు,యువకులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను ఓదార్చిన బడే నాగజ్యోతి

మహబూబాబాద్ జిల్లాజన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం ఏప్రిల్ 19 గంగారం మండలం కోమట్లగూడెం గ్రామానికి చెందిన జనగాం పాపమ్మ .దుర్గం సమ్మక్క ఇటీవల కాలంలో అనారోగ్యం తో మరణించారు.వీరి కుటుంబాలను పరామర్శించిన ములుగు మాజీ జడ్పి చైర్ పర్సన్ నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి మృతుల కుటుంబాలకు టీఆర్ఎస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని అన్నారు.వారిని ఓదార్చి మనో ధైర్యంను ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కొత్తగూడెం మండలం అధ్యక్షులు ఈసం సమ్మయ్య గంగారం మండల అధ్యక్షులు ఈర్ప సూరయ్య దుర్గం నారాయణ చెన్నూరి వెంకన్న జాడి పాపయ్య యాకబ్రం పాయిరి శంకర్ సోషల్ మీడియా ఇన్చార్జి జనగాం రవి తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్

జనసముద్రం న్యూస్ : ఏప్రిల్ 19 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఈ నెల 21 సోమవారం సికింద్రాబాద్ లోని సీతాఫల్ మండి లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు అందరు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయండి. ప్లీనరీ సమా వేశం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగు తుంది. అలాగే ఈ సమావేశంలో పాల్గొనే పెద్దపల్లి జిల్లాలోని మంథని డివిజన్ తెలంగాణ ఉద్యమ కారులందరు సమావేశానికి ముందే అక్కడికి చేరుకునే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలి.



## కాంగ్రెస్ నాయకుల ఆద్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ఎస్డిఎఫ్, డిఎంఎఫ్టి నిధుల ద్వారా 1.50 కోట్ల రూపాయలు మంజూరు చేసిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారికి కృతజ్ఞతగా మండల కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నిధులలో నుండి చొప్పదండి పట్టణానికి ఒక కోటి (01) రూపాయల నిధులు కేటాయించి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, వైస్ ఛైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, మాజీ కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, నాయకులు ముద్దం తిరుపతి, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, ఈర్ల స్వామి, పత్తిపాక నరేశ్, పెరుమాండ్ల రవీందర్, గుంటి స్వరూప, పెద్ది రాజేందర్, తోడేటి డేవిడ్, సోమిడి శ్రీనివాస్, పాలూరి ప్రసాద్, కనుమల్ల రాజశేఖర్, చాంద్ పాషా, యామ తిరుపతి, నూనె చందు, బండారి రాజేష్, జహంగీర్, చీకట్ల గంగరాజు, గుర్రం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# కూకట్ పల్లి జర్నలిస్టుల అండగా నిలిచిన వడ్డేపల్లి రాజేశ్వరరావు.

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 20 కూకట్పల్లి నియోజకవర్గ%శీ% పరిధిలో జర్నలిస్టుల సంక్షేమానికి కోటి రూపాయల విరాళం తన జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కు అందజేత అభినందించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేసే జర్నలిస్ట్ యోధులకు కూకట్ పల్లి బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అండగా నిలిచారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం, శాశ్వత నిధిని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన ఆయన కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. శనివారం ఆయన నివాసం వద్ద జరిగిన వడ్డేపల్లి రాజేశ్వరరావు జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 25 లక్షల చెక్కును మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు అందజేశారు. చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులను చూసి వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ తాను చెల్లించానని ఈ సందర్భంగా తెలిపారు. తన సూచన మేరకు కూకట్పల్లిలోని సీనియర్ జర్నలిస్టులు ఏకతాటిపైకి వచ్చి కూకట్పల్లి జర్నలిస్టు మ్యూచువల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. తాను ఇస్తున్న కోటి రూపాయలను జర్నలిస్టులు శాశ్వత అవసరాలైన భూమి కొనుగోలు కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జర్నలిస్టులకు అండగా నిలిచిన వడ్డేపల్లి రాజును అభినందించారు. నాయకులకు, జర్నలిస్టులకు ఎంతో విడదీయరాని బంధం ఉంటుందని శనివారం నాడు వడ్డేపల్లి రాజు చేసిన పని మరింత బలోపేతం చేసిందని ఈటల ఆశాభావం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు తమ సొంత కుటుంబాలను సైతం వదిలేసి ప్రజల సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుంటారని కొనియాడారు. యాజమాన్యాల నుంచి వచ్చే జీతభత్యాలు అంతంతమాత్రంగానే ఉంటాయని



అన్నారు. జర్నలిస్టులకు పెద్ద మొత్తంలో డబ్బులను అందజేసేందుకు ముందుకు వచ్చిన రాజు మనసు ఎంతో గొప్పది అన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని జర్నలిస్టులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, ప్రధాన కార్యదర్శి ఆర్. కె.దయాసాగర్, కోశాధికారి ఎం ఏ కరీం, సీనియర్ జర్నలిస్టులు తొట్ల పరమేష్, నిమ్మల శ్రీనివాస్, విద్యా వెంకట్, నవీన్ రెడ్డి, వేణుమాధవ్, మాణిక్య రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, హరి, దామోదర్, విష్ణు, శ్రీనివాస్ యాదవ్, రాము, కైలాష్, మహేందర్, సాగర్ రెడ్డి, ప్రవీణ్ ,రాజు యాదవ్ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని రక్షించుకునే బాధ్యత

## ప్రతి ఒక్క భారతదేశ పౌరుని బాధ్యత పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జే బాబు జై భీమ్ జై సంమిధన్ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి భద్రాచలం నియోజవర్గ ఇన్చార్జి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాజీ ఎమ్మెల్యే పోడియం వీరయ్య నేతృత్వంలో భద్రాచలం నియోజకవర్గం లో అన్ని మండల కేంద్రాలలో గ్రామాలలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలను ఇంటింటా తీసుకపోవాలని నిర్ణయించుకోవడం జరిగింది మహాత్మ గాంధీజీ గారు 1925లో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి నేటికీ 100 సంవత్సరలు పూర్తి అవుతున్న సందర్భంగా అలాగే భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతోనే ఈ దేశానికి స్వతంత్రం గాని లిఖితపూర్వ రాజ్యాంగం అమల్లోకి తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి దక్కుతదని ఉద్దేశంతో నేడు అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాబు జై భీమ్ జై సంవిదన్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లను ఉద్దేశంతో ప్రతి నియోజకవర్గంలో మండల కేంద్రంలో గ్రామ గ్రామాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం10 సంవత్సరాలుగా అధికారంలో ఉండి పేద మధ్యతరగతి ప్రజలకు తీవ్రమైన నష్టం కలిగిస్తూ అనాలోచిత విధానంతో అనేకమైన ఇబ్బందులు గురిచేసిన బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాలకు సరైన బుద్ధి చెప్పాలని ప్రభుత్వపరంగా



నిరు పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ నాయకత్వం ముందుండాలని కోరడం జరిగింది.

## రాజాపేట లో గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశం మాట్లాడుతున్న బీర్ల ఐలయ్య

### అకాల వర్షం వల్ల పిడుగు పడి గొర్రెలు మేకలు మృతి

### నష్టపోయిన వారికి ఆర్థిక సాయం

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

రాజపేట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.అకాల వర్షం వల్ల రేణికుంటా చల్లురు గ్రామంలో పిడుగు పాటు కు గుర్రై పాడి పశువులు,గొర్రెలు,మేకలు మృతి చెందడం బాధాకరమన్నారు.ఈ విషయం తెలిసిన వెంటనే సంబంధించిన అధికారులతో మాట్లాడి చనిపోయిన వాటి వివరాలు, పంచనామ నిర్వహించి రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారం అందించాలని తెలపడం జరిగిదన్నారు.ప్రభుత్వం సహాయంతో పాటు బీర్ల ఫౌండేషన్ సహాయంతో ఇద్దరు రైతులకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు అందిచమన్నారు. అదేవిధంగా నష్టపోయిన వరి పంటలు,మామిడి తోటలకు నష్ట పరిహారం వచ్చేలా వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారితో మాట్లాడటం జరిగిందన్నారు.రాజపేట మండలం లో మల్లయి చెరువు కాలువ పనులకు ,తుర్కపల్లి మండలం గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా తాగు సాగు నీరుకు ఇబ్బందులు ఉండవని చెప్పారు..ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అన్నారు. పండిన పంటను వెంటనే కొనుగోలు చేసి మూడు రోజుల్లనే రైతు ఖాతాలు డబ్బులు వచ్చే విధంగా ఈప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ ప్రజాప్రభుత్వంలో ఏ రైతు కూడా ఇబ్బందులు పడవద్దన్నారు.



.రాజపేట మండలం బేగం పేట,రేణికుంటా గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న విషయం దృష్టికి రాగానే వెంటనే పోలీస్,రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందని, ఎక్కడ కూడా అక్రమంగా ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు.మన ఇసుక ను మనం కాపాడుకోవాలని,ఏదైనా ఇంటికి సంబంధించి అవసరం ఉంటే రెవెన్యూ అధికారుల వద్ద అనుమతులు తీసుకొని ఇసుకను ఉపయోగించు కోవలన్నారు.

## సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025

### రైతులు,ప్రతి ఒక్కరూ భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి

### పకడ్బందీగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలిలి:

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 19 మహబూబాబాద్ జిల్లాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25 అవగాహన సదస్సు శనివారం జిల్లాలోని చిన్న గూడూరు మండలం, ఉగ్గంపల్లి గ్రామం రైతువేదికలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేశ్, స్థానిక తహసిల్దార్ మహబూబ్ అలీ తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి సేవలు అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం 2025, ప్రవేశపెట్టిందని ప్రజల సౌకర్యార్థం అనేక మార్పులు చేర్పులు చిన్నచిన్న పొరపాట్లను సరిచేసుకునే అవకాశం కల్పించిందని ఆయన గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో భూ సమస్యను గుర్తించి సంబంధిత తహసిల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, కలెక్టర్, కమిషనర్ తదితర స్థాయిల్లో సమయానుకూలంగా సమస్యను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ చట్టంపై ప్రతి ఒక రైతు వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు.



అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ ఉదాహరణకు గత ధరణి కాలంలో చిన్న సమస్య పరిష్కరించడం కోసం అనేక ఇబ్బందులు ఏర్పడేవని కోర్టు వరకు వెళ్లి వారి ఆదేశాల ప్రకారం రెవెన్యూ అధికారులు నడుచుకొనేవారని, ఇప్పుడు నాథన్ చట్టం ద్వారా సమస్య సులభంగా పరిష్కారం అవుతుందని తెలిపారు. అంతకుముందు రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్ చట్టం యొక్క వివరాలను రైతులకు, హాజరైన ప్రజలందరికీ చదివి వినిపించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అర్థమయ్యే రీతిలో చెప్పారు.గ్రామంలోని రైతులు కృష్ణారెడ్డి, వెంకన్న, కమలాకర్ తదితరులు చట్టంలోని కొన్ని కొన్ని విషయాల పై వివరాలు కోరగా కలెక్టర్, అదనపు కలెక్టర్ వారి సందేహాలకు సమాధానాలు, పరిష్కార మార్గాల పై వివరించారు.అనంతరం చిన్న గూడూరు మండల కేంద్రం, పర్వతగిరి గ్రామం సోమ్లా తండాలోని సహకార శాఖ ఆధ్వర్యంలో నడిచే దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రంలో అన్ని ఏర్పాట్లు సమకూర్చాలని టార్పాలిన్స్, గన్ని సంచులు అందుబాటులో ఉంచాలని, మాయిశ్చర్ వచ్చే విధంగా చూసుకుని ఎఫ్.సి.ఐ నామ్స్ ప్రభుత్వ సూచనల ప్రకారం దాన్యం కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతుల వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే సంబంధిత రైతుకు డబ్బులు పడే విధంగా సెంటర్ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి గణేష్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారిని కృష్ణవేణి, స్థానిక తహసిల్దార్ మహబూబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.



## కన్నా సునీత - వేణు గౌడ్ ల సిల్వర్ జూబ్లీ వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్న చిలువేరు సమ్మి గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ స్టేషన్ లోని శ్రీ మాతా మెడికల్ షాప్ ఆర్.ఎం.పి డాక్టర్ కన్నా వేణు–సునీత ల సిల్వర్ జూబ్లీ వివాహ మహోత్సవ వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది.వివాహమై 25 సంవత్సరాలు కావడంతో వారి కుమార్తెలు చేతన రూప (ఎంబిబిఎస్), సారిక రూప లు వారి సమక్షంలో తల్లిదండ్రుల 25 సంవత్సరాల వివాహ వార్షికోత్సవ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించగా ఈ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై దంపతులకు నూతన పట్టు వస్త్రాలు బహుకరించి ఇలాంటి వివాహ మహోత్సవ వేడుకలు నిండు నూరేళ్లు జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో, కలకాలం చల్లగా ఉండేలా ఆ దేవుడి ఆశీస్సులు మెండుగా వారిపై ఉంటాయని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్ పసిక నాగిరెడ్డి, కేసముద్రం మండల డీలర్ల సంఘం అధ్యక్షులు గొర్రె వెంకన్న గౌడ్,బందారపు రమేష్, అభిషేక్,రాజా,భద్రకాళి రమేష్ తదితరులు పాల్గొన్నారు.










## పిడుగురాళ్ల పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని చేపట్టిన మున్సిపల్ కమిషనర్ పి. శ్రీధర్

### ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ

జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 19, పిడుగురాళ్ల :–

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం లో అనగా ఈరోజు 19/ 4 /2025 న పిడుగురాళ్ల పట్టణంలో పరిసరాల పరిశుభ్రత కోసం పురపాలక సంఘం పలు కార్యక్రమాలు చేపట్టింది. ఈ సందర్భంగా ఈరోజు మూడవ శనివారం కావున స్వచ్ దివాస్ కార్యక్రమానికి సంబంధించి ఎలక్ట్రానిక్ వ్యర్థాల తొలగింపు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఈ సందర్భంగా ఇళ్లల్లో ఉన్న పాడైన టీవీలు, సెల్ ఫోన్లు, మిక్సీలు, చార్జర్లు ఇతర ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించడానికి పురపాలక సంఘం సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది ఇళ్ల వద్దకు . వెళ్లి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించారు అంతేకాకుండా గవర్నమెంట్ ఆఫీసులు మరియు ప్రైవేట్ ఆఫీసుల్లో కూడా ఈ వ్యర్థాలను సేకరించడం జరిగింది. మరియు ప్రతి వార్డుల్లోనూ ర్యాలీలు మరియు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు మరియు మెప్మా సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది పిడుగురాళ్ల పట్టణ సిఐ వెంకట్రావు మరియు కూటమి ప్రతినిధులు జర్నలిస్టులు పాల్గొనడం జరిగింది.





## దాతల సహాయంతో 300 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 19, కారంపూడి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం దాతల సహాయంతో శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ వారం దాతలుగా పాగాల బాల సోమయ్య ధర్మపత్ని శశిదేవి, గొల్లపల్లి అనంతశివ (హెచ్ ఎం) ధర్మపత్ని అలివేలు మంగమ్మ, కొల్లి హనుమంతరావు ( ఈఓ) ధర్మపత్ని అరుణ, బండ్ల శేషయ్య ధర్మపత్ని శ్రీదేవి, రేళ్ళ శ్రీనివాసరావు ధర్మపత్ని వెంకట నరసమ్మ, ఉన్నం చిన్న పూర్ణయ్య ధర్మపత్ని అన్నపూర్ణమ్మ మనవళ్లు నరేంద్ర భూపతి, శివాజీ వీరందరి సహకారంతో 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ చేయడం జరిగినది నారాయణ సేవ కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, ఉన్నం రామయ్య, లింగాల శ్రీనివాసరావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు మాడిశెట్టి పుష్పలత, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, సూరే ధనలక్ష్మి, చింతల శారద, గుండా మహేశ్వరి, దేవరకొండ శైలజ, చింతా సుశీల, ఊటుకూరి వాణి, చిన్ని అనంతలక్ష్మి, సూరే గీత,పల్లా పద్మ, ఊటుకూరి వెంకాయమ్మ తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అనారోగ్యంతో హెూంగార్డు మృతి

**హెూంగార్డు శివకుమార్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు .**

**హెూంగార్డు కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటాం - జిల్లా ఎస్పీ.**

**కుటుంబ సభ్యులను ఓదార్చిన పోలీసు అధికారులు, తోటి సిబ్బంది.**

రాయచోటి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19 అనారోగ్యంతో మృతి చెందిన హెూంగార్డు 498 జి.శివకుమార్ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు తెలిపారు. రాజంపేట సబ్ డివిజన్ పోలీసు అధికారి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు శివకుమార్ అనారోగ్యంతో సెలవులో ఉన్నారు. సుండుపల్లి లో తన ఇంట్లో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. హెూంగార్డు శివకుమార్ మృతి పట్ల అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. హెూంగార్డు సిబ్బంది దురదృష్టకర రీతిలో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.హెూంగార్డు శివకుమార్ మృతిపట్ల సుండుపల్లి ఎస్ఐ. యం.శ్రీనివాసులు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ బి.అమరనాథ్ రెడ్డి, రాజంపేట సబ్ డివిజన్ హెూంగార్డు ఇంచార్జి,వి. లక్ష్మిరెడ్డి, పోలీసు సిబ్బంది, సహెూద్యోగులు విచారం వ్యక్తం చేసి సుండుపల్లి మండలం, కోడూరువాండ్లపల్లి



గ్రామంలో వారి స్వగృహం నందు ఉన్న ఆయన భౌతిక కాయానికి సంతాపం తెలిపి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, వారికి మనఃశాంతిని, మనోనిబ్బరాన్ని ప్రసాధించాలని భగవంతుణ్ణి వేడుకున్నారు. మృతునికి భార్య నవ్యసుధ, కుమారులు యోగేష్, ధనుష్ ఉన్నారు.జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పోలీసు అధికారులు హెూంగార్డు శివకుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి, దహన సంస్కారాల నిమిత్తం 20 వేల రూపాయల నగదును ఆయన సతీమణి, నవ్యసుధ కి అందజేశారు




## మద్దిరేవుల లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై గ్రామస్థులతో ర్యాలీ

లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19 లక్కిరెడ్డిపల్లె మండలం మద్దిరేవుల గ్రామం లో ఈడిగ పల్లెలో మూడవ శనివారం గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం గ్రామ సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలోనీ ప్రభుత్వ భవనాల్లో ప్రాథమిక పాఠశాల, సచివాలయం, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లలో పరిశుభ్రత పాటించడం అనంతరం ర్యాలీ , స్వచ్ఛత ప్రతిజ్ఞ గ్రామస్థులతో చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని ప్రభుత్వ కార్యాలయంలోని సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామ సభ నిర్వహించి నిరూపయోగమైన ఎలెక్ట్రానిక్ పరికరాలు వలన జరిగే అనర్థాల గురించి పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి గ్రామస్థులకు వివరించారు. సాధ్యమైనంత వరకు ఎలెక్ట్రానిక్ పరికరాలు పాడవకుండా చూడాలని వాటిని మరమ్మతులు చేయించి తిరిగి వినియోగం లోకి తీసుకరావాలని , పాడైన విధ్యుత్ ఉపకరణాలు భూమిలో కలవడానికి చాలా సమయం పడుతుందని, దీని ద్వారా భూసారం దెబ్బతింటుందని ఇటువంటి చెత్తను జాగ్రత్తగా క్లాప్ మిత్రాల ద్వారా గ్రామ పంచాయతీకి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది వేణుగోపాల్, సిరిబాబు, నందిని, లావణ్య,వార్డు మెంబర్లు, అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్అరుణ,ఉపాధి పీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అర్హులైన పేదలందరికీ పక్కా గృహాలు మంజూరు చేయాలి

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19

లక్కిరెడ్డిపల్లి మండలంలోని అర్హులైన పేదలందరికీ పక్కా గృహాలు మంజూరు చేయాలని తెలుగు యువత ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి తాసిల్దార్ కి కొలిమి పకీరయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగినది మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి లో చాలామంది పేదవారికి ఇప్పటికే పక్కా గృహాల కోసం అర్జీలు పెట్టుకున్నారని ఇంకా కొంతమంది లేని వారికి ఈరోజు తాసిల్దారు గారికి అర్జీ రూపంలో వినతి పత్రం ఇచ్చామని తొందర్లో వారికి కూడా గృహాలు మంజూరు చేయాలని తాసిల్దార్ ని కోరమని తెలియజేశాడు



## కష్టజీవుల పాదయాత్ర జయప్రదం చేయండి

### శ్రీ సత్య సాయి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి కదిరప్ప

పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 19:–

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నేల అనంతపురం జిల్లాలో 21,22 తేదీల్లో,జరుగు కష్టజీవుల పాదయాత్ర జయప్రదం చేయాలని కదిరి సిపిఐ కార్యాలయంలో కరపత్రం రిలీజ్ చేయడం జరిగినది.గ్రామీణ ఉపాధి పథకం చట్టం అమల పరచాలని ఉపాధి కూలీలకు పని దినములు 200 రోజులు కల్పించాలి రోజువారి కూలి రేట్లు 700 ఇవ్వాలిగ్రామీణ ప్రాంతాలలో ఇతర రాష్ట్రాలకు వలసలు ఆపాలి,21వ తేదీన బండ్లపల్లి నుంచి ఉదయము 8 గంటలకు పాదయాత్ర మొదలుపెట్టి 22వ తారీఖున అనంతపురం టవర్ క్లాక్ దగ్గర నాలుగు గంటలకు బహిరంగ సభ కు శ్రీ సత్య సాయి జిల్లా నుంచి ఉపాధి కూలీలు కష్టజీవులు పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొంటున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జల్లి విల్సన్,రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్ హాజరవుతున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణ,డి హెచ్ పీఏ స్ జిల్లా కార్యదర్శి అంజన బాబు,సిపిఐ పట్టణ కార్యదర్శి మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామాంజి,శివశంకర్,ముకుంద, టెంకాయలు మనోహర్, హనుమంత్ రెడ్డి,రమేష్, మురళి,భారతమ్మ,తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రింట్ మీడియా పాత్రికేయులు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 19, వెల్దుర్తి బీ

మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని వెల్దుర్తి లోని ఆయన నివాసంలో గల క్యాంపు కార్యాలయంలో ప్రింట్ మీడియా పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో... పగిడిపల్లి విజయ్, పివిఆర్ యాదవ్, బుట్టి అక్కయ్య(జనసముద్రంన్యూస్ దినపత్రిక), పి.చంద్రశేఖర్, రవికుమార్, బి.హనుమంతరావు(జనసముద్రంన్యూస్ దినపత్రిక), ఉప్పలపాటి కళ్యాణ్ కుమార్, శివ నాయక్ ఉన్నారు.

## దేశభక్తి పేరుతో దేశాన్ని ముంచుతున్న బిజెపి ప్రభుత్వం- ఏపిపిసిసి కాంగ్రెస్ నేత కె ఇందాదుల్లా ఖాన్



పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, ఏప్రిల్ 19:–

దేశభక్తి ముసుగులో దేశాన్ని కేంద్రబిజెపి ప్రభుత్వ నాశనమునకు గురిచేసి, అల్లకొల్లోలం చేస్తుందని ఏపీపీసీసీ కాంగ్రెస్ నేత కె ఇందాదులా ఖాన్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను కాల్చడం మేమిటని బిజెపి నేతలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు.నేషనల్ ఏరాల్డ్ కేసుకు సంబంధించి రాహుల్ గాంధీ పై చేస్తున్న ఆరోపణలు కాకముందే ఏదో తప్పు జరిగి పోయిందని ప్రజలను మభ్య పెట్టేందుకు హిందూపురం పట్టణంలో బీజేవైఎం ఆధ్వర్యంలో తమ నాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను కాల్చారన్నారు. ఎవరైనా ఆకలితో చిన్న దొంగతనం చేస్తే ఆకలిని తీర్చుకో నే క్రమంలో చేసిన దొంగ తనాన్ని అడ్డుపెట్టుకొని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటుందన్నారు.కాగా బిజెపి ప్రభుత్వ హయాంలో దేశంలో పెద్దపెద్ద బడా బాబులు వేల కోట్ల రూపాయలు బ్యాంకులు నుంచి దోపిడి చేసి దేశాన్ని విడిచిపెట్టిన వారిని ఏమి చేయలేని దుస్థితి దేశంలో కొనసాగుతున్న అన్నారు. చేతనైతే అలాంటి వారి దిష్టిబొమ్మలను కాల్చి సత్తా చూపాలన్నారు.పంట రుణాలు తీసుకునే రైతన్నలు వేలకు అప్పు వడ్డీ చెల్లించకపోతే వారిని వేదించి బాధించి మరి వారి ఆస్తు పాస్తులను వేలం పాట వేయిస్తారు.బ్యాంకులకు కోట్లు కుచ్చుటోపి పెట్టి, విదేశాలకు చేరుకొని విలాసవంతమైన జీవితాలను అనుభవిస్తున్న వారిని వదిలిపెట్టి,ప్రజల పక్షాన ప్రశ్నించే నాయకులను గొంతులు కోయడం బిజెపికి త్వరలో పోయేకాలం దగ్గర పడిందని పేర్కొన్నారు. బీజేవైఎం కూడా నాయకులకుఈ విషయాలను గుర్తు చేశారు. అలాంటి వారిపై ఇంతవరకు చర్యలు లేవన్నారు.బ్యాక్ మనీతో,దేశ ఆర్థిక పరిస్థితిని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న బడాబాబుల దిష్టిబొమ్మలను చేతనైతే కాల్చాలని హితువు పలికారు. బిజెపి ప్రభుత్వంలో కార్పొరేటర్ల దోపిడీకి అన్ని విధాల అండదండలు అందిస్తున్న కేంద్ర మంత్రుల దిష్టిబొమ్మలను తగలేయాలని ఎద్దేవా చేశారు,అనవసర నిందలు చేస్తూ,తమ పార్టీ నాయకుల దిష్టిబొమ్మలను కాలుస్తూ,గురుగింజ రాజకీయాలు చేయడం దేశప్రజలు గమనిస్తున్నారని, ఇదంతా చూస్తున్న దేశ ప్రజలు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్తారని ఆయన కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## వివాహ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి

రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19

రామాపురం మండలం రాచపల్లె గ్రామం చిర్రావాండ్లపల్లె కు చెందిన యలగపల్లె శివారెడ్డి కుమార్తె వివాహ వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిరామాపురం మండలం సరస్వతిపల్లె గ్రామానికి చెందిన చెన్నూరు వెంకట నరసింహులు కుమార్తె వివాహ వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.

## గన్నమనేని వెంకయ్య గారి విగ్రహం ఆవిష్కరించిన ఎంపీ లావు , చీఫ్ విప్ జీవి , జూలకంటి.

పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 19.
వినుకొండ పట్టణంలోని వెన్నెల సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న కాలువ కట్ట వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గన్నమనేని వెంకయ్య విగ్రహం ఆవిష్కరించి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవి ఆంజనేయులు మరియు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి
ఈ సందర్భంగా లావు మాట్లాడుతూ, గన్నమనేని వెంకయ్య పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఆయన నిబద్ధత, కార్యదీక్ష అందరికీ ఆదర్శనీయమని అన్నారు. జీవి మాట్లాడుతూ, వెంకయ్య పేద ప్రజల కోసం ఎనలేనికృషి చేశారని, వారి ఆశయాలను కొనసాగించడం



మనందరి బాధ్యత అని అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు కూటమి నాయకులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రక్తపాతం ఇంకెంతకాలం పిన్నెల్లి..? జమ్మలమడక ఘటనపై ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం..!



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 19.
పచ్చని పల్లెల్లో ఇంకెంతకాలం రక్తపాతం సృష్టిస్తావు పిన్నెల్లి? అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రశ్నించారు. శనివారం మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో వైసిపి గుండాల దాడిలో గాయపడి, చికిత్స పొందుతున్న జమ్మలమడక గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులను ఆయన పరామర్శించారు. గ్రామాల్లో గత కొంతకాలంగా వైసీపీ మూకలు టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని, అది మంచి పద్ధతి కాదని ఎమ్మెల్యే హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గత ఐదు సంవత్సరాలుగా మాచర్ల నియోజకవర్గంలో సృష్టించిన అరాచకం, దౌర్జన్యం, దాడులు, అవినీతి కేసుల్లో జీవితాంతం జైల్లో ఉంటారని, ఆయనతోపాటు వైసీపీ నాయకులను, కార్యకర్తలను తోడు తీసుకొని వెళ్లేందుకే పల్లెల్లో అలజడులను సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే..., ఇటువంటి దాడులకు తెగపడుతున్నారని ధ్వజమెత్తారు. హత్యా రాజకీయాలు చేస్తే సహించేది లేదని పేర్కొన్నారు. దాడుల వెనక ఎంతటి వారు ఉన్నా, చట్టపరంగ శిక్షించబడతారని బాధిత కుటుంబ సభ్యులకు ఆయన భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మాచర్ల పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టండి.. పర్యావరణాన్ని కాపాడండి.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవి, ఎంపీ లావు.

పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 19.
ప్లాస్టిక్‌వాడకాన్నినిలిపివేసిపర్యావరణాన్నికాపాడుకుందామని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ,ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయల్ తెలిపారు. వినుకొండ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వినుకొండ పురపాలక సంఘంఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛభారత్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా పర్యావరణానికి ముప్పు వాటిలోతుందని, ప్రజలందరూ సహకరించి ప్లాస్టిక్ వాడకం నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి



బ్రహ్మారెడ్డి మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాల వెంకటాపురం ను ఉన్నత పాఠశాలగా ఉన్నతీకరణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు, ఉపాధ్యాయులు




చిలమత్తూరు,జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 19:-
మండల కేంద్రంలోని వీరాపురం పంచాయతీలో నేటి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు చేస్తున్న తరుణంలో మా పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్పు చేయడం చాలా సంతోషకరమని వెంకటాపురం గ్రామ ప్రజలు ,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
వెంకటాపురం సమీపంలోని దాదాపు 8 గ్రామాల ప్రజలు హై స్కూల్ విద్య కోసం ఎంతో వ్యయ ప్రయాసలతో దాదాపు 12 కిలోమీటర్ల దూరంలోని చిలమత్తూరు మండల కేంద్రానికి వెళ్ళవలసి వచ్చేదని.ఇక్కడ హై స్కూల్ ఏర్పాటు చేయడంతో ఎంతో మంది విద్యార్థులకు మేలు జరుగుతుందని,డ్రాప్‌అవుట్స్ తగ్గుతాయని తెలియజేశారు. ఇక్కడ హై స్కూల్ ఏర్పాటు కొరకు కొన్ని సంవత్సరాల నుంచి గ్రామ ప్రజలు,గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు, వెంకటాపురం ప్రజాప్రతినిధులు మరియు పాఠశాల పరిస్థితి గురించి అనేకమార్లు పత్రికల్లో కథనాలు ప్రచురించిన పత్రికా విలేకరుల కృషి ఫలితంగా పాఠశాల ఉన్నతీకరణ జరిగిందని, ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రేమ ,శాంతి మార్గమే క్రీస్తు ఆశయం..!



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 19.
ప్రేమా, కరుణా,శాంతియుత మార్గాలలో మానవాళిని నడిపించేందుకే క్రీస్తు జన్మించారని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక లూథరన్ చర్చ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "రన్ ఫర్ జీసస్" ర్యాలీలో పాల్గొని, మాట్లాడారు. సమాజంలో శాంతి నెలకొల్పినప్పుడే ప్రాంతాలు అభివృద్ధిని సాధిస్తాయని ఎమ్మెల్యే చెప్పారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమని, బైబిల్ లోని ఒక అధ్యాయాన్ని ఈ సందర్భంగా చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో లూథరన్ చర్చ్ సంఘ కాపరులు, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోషకాహార పక్షోత్సవాలు కార్యక్రమం

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి
స్థానిక దొనకొండ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎందు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిని ఆధ్వర్యంలో కిశోర బాలికలకు స్కానింగ్ నిర్వహించడం అయినది. రక్తహీనత గురించి వివరించడం అయినది పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని సుభాషిని తెలియజేశారు. దొనకొండ ఆర్ఎస్ అంగన్వాడి సెంటర్ నందు కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి వర్కర్ లీలా కుమారి మరియు అంగన్వాడీ హెల్పర్ జరీనా సెంటర్ యొక్క పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లులు పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ సూపర్వైజర్ చేయించడం అయినది ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విన్యాసమ్మ. రూతు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని. అంగన్వాడి వర్కర్స్ ఝాన్సీ. రాణి. ఆశ నాగేంద్రమ్మ పాల్గొనడం జరిగింది. అలాగే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయడం జరిగింది

## నల్లమాడ జడ్పిపి హెచ్ స్కూల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్

## ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాల నిర్వహణ పర్యావరణానికి శ్రేయస్కారం: నల్లమాడ ఎంపీడీవో ఆజాద్

నల్లమాడ,జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 19:
స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నల్లమాడ జడ్పీహెచ్ పాఠశాల నందు ఎలక్ట్రానిక్ వ్యర్థపదార్థాలనిర్వహణపైకార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లమాడ ఎంపీడీవో హాజరై స్వచ్ఛభారత్ కార్యక్రమాలు ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో భాగస్వామ్యం కావాలని కోరారు. విస్మరించబడిన ఎలక్ట్రానిక్ మరియు విద్యుత్ పరికరాలైన కంప్యూటర్లు సెల్ ఫోన్లు డివైస్ లు కేబుల్ వైర్లు ఫ్రిడ్జు ఏసీలు టీవీలు ల్యాప్ టాప్ మొదలగు వాటి నుండి బ్రోమినేటెడ్ జ్వాలానిరోధకాలు, కాడ్మియం,సీసం వంటి విషపూరిత భారీ లోహాలు ఉండడం వల్ల అవి పర్యావరణానికి చాలాహానికరంగా తయారవుతున్నాయి.ఈ విష పదార్థాల వల్ల మొక్కలు నాశనం కావడం,భూగర్భ జలాలు కలుషితం కావడం వాయు కాలుష్యం జంతువులు మరియు మానవుల ఆరోగ్యం పైన కూడా వీటి యొక్క ప్రభావం అధికంగా ఉంటున్నది.వీటి యొక్క ప్రాధాన్యతను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వేస్ట్ నిర్మూలనలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్



కార్యక్రమాన్ని చేపడుతున్నాయి.కాబట్టి ప్రజలందరూ కూడా వీటిని బాధ్యతగా తీసుకొని పర్యావరణాన్ని మానవుల మరియు జంతువుల ఆరోగ్యాలను కాపాడుటకు తమ వంతు సహకారం అందించాలని ఎంపీడీవో కోరారు.డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలలో ఉండే విషపూరిత రసాయనాలు వేడెక్కినప్పుడు వాతావరణం లోకి విడుదల కావడం జరుగుతుంది. ఇందులో సీసం,జింక్,బేరియం లాంటి మానవ ఆరోగ్యానికి హాని కలిగించే విష పదార్థాలు ఉండడం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్ డయేరియా,ఆకలి మందగించడం,కండరాలు



మరియు కడుపునొప్పి లాంటి దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని వారు తెలిపారు.
అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన వారు ఎంపీడీవో ఆజాద్,ఈవో (పిఆర్ & ఆర్డి) అమర్నాథ్ రెడ్డి ఎం ఈ ఓ 2 సురేష్,స్వచ్ఛభారత్ ఎంఆర్పి గంగాధర్,పంచాయతీ కార్యదర్శి విశ్వనాథ్ రెడ్డి, వెలుగు ఏ పి ఎం గోపాల్,హెచ్ ఎం శ్యామ్,డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, సచివాలయ సిబ్బంది,పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా పోస్టర్ ని విడుదల చేసిన సత్య సాయి జిల్లా కలెక్టర్

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో సుమారు బహుళ జాతీయ 20 కంపెనీలు హాజరు...**
**- శ్రీ బాలాజీ విద్యా విహార్ డిగ్రీ కళాశాలలో నిర్వహించే జాబ్ మేళా ను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలి.**




పుట్టపర్తి, జనసముద్రం న్యూస్,ఏప్రిల్ 19:-
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22, 2025 వ తేదీన మంగళవారం ఉదయం 9-00 గంటలకు హిందూపురం లోని శ్రీ బాలాజీ విద్యా విహార్ డిగ్రీ కళాశాలలో దాదాపు 20 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని,నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ మెగా జాబ్ మేళా లో బహుళ జాతీయ 20 కంపెనీలు పాల్గొనుచున్నాయని ,వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.మెగా జాబ్ మేళాలో టెక్ మహీంద్రా,ట్రిటజ్ఐటీ,హైఉండయ్ మోటార్స్,టాటా ఎలక్ట్రానిక్స్, జై సాఫ్ట్వేర్ సొల్యూషన్స్,ఫ్లిప్ కార్ట్,విప్రో ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్,డా రెడ్డి స్,మెడ్ ప్లస్,కిమల్ ,డైకిన్, లాంటి బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు.ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి.ఫార్మసీ /ఎమ్. ఫార్మసీ,నర్సింగ్ /ఏనీ డిగ్రీ , ఏనీ బి.టెక్, పి.జి,చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 40 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు.
మరిన్నివివరాలకు,9676706976,996668224 6ఫోన్‌నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు.
అర్హతకలిగినఅభ్యర్థులు
https://naipunyam.ap.gov.in/user-registration లో రిజిస్టర్ చేసుకోగలరు.

## లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19
లక్కిరెడ్డిపల్లి మండలం ఐసిడిఎస్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ పద్మావతమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఆఫీస్ చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి ఆఫీసు లోపల గదులన్నింటినీ సిబ్బంది చేత శుభ్రపరిచి అక్కడినుండి కార్యకర్తలతో కలసి ర్యాలీగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అంటూ నినాదాలు చేసుకుంటూ ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతమ్మ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వేస్టేజ్ పైన చుట్టుపక్కల ప్రజలకు అవగాహన కలిగించారు ఆ వస్తువుల వలన కలిగే దుష్ప్రభావాల గురించి తెలియజేస్తూ ఎలక్ట్రికల్ వస్తువులు పాడవకుండా చూడాలని చెడిపోయిన వస్తువులను మరమ్మతులు చేసుకుని తిరిగి వినియోగించాలని మరమ్మత్తులు చేసినా పనికిరాని వస్తువులను భూమిలో వేయకుండా క్లాప్ మిత్ర ద్వారా స్టోరేజ్ రూములకు పంపాలని సూచించారు ఒకవేళ ఆ వస్తువుల భూమిలో వేస్తే అవి కరగడానికి చాలా రోజులు పట్టి భూ సమతుల్యత దెబ్బతింటుందని ఆమె తెలియజేశారు కార్యకర్తలు మరియు ప్రజల చేత స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతమ్మ తోపాటు సూపర్వైజర్లు దాద్ బి, తులసమ్మ, లక్ష్మీ, లత, సీనియర్ అసిస్టెంట్ గణేష్, అటెండర్ విజయమ్మ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు మీద అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోము... టీడీపీ నాయకులు సిఎచ్. రామ్మోహనరావు, పల్లి శ్రీను, టి. దాసుబాబు

లింగపాలెం,జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 19
లింగపాలెం మండలానికి చెందిన కూటమిలో భాగమైన బిజెపికి చెందిన కొందరు నాయకులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గరిమళ్ల చలపతిరావు సీనియర్ నాయకులు గుత్తా సాయి సత్య వర ప్రసాద్ (పెద బాబు) పై నిరాధారమైన అసత్య ఆరోపణలు చేయడం సరికాదు అని నాయకులు అన్నారు.
ఈ సందర్భంగా ధర్మాజీగూడెం గ్రామంలో విలేకర్ల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా కార్యదర్శి చెరువుగట్టు రామ్మోహన్ రావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లి శ్రీను, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాడేపల్లి దాసుబాబు విమర్శించారు. ఒక పథకం ప్రకారమే బీజేపీ మండల నాయకులు ప్రెస్ మీట్ లో మాట్లాడటం జరిగిందని మేము భావిస్తున్నాం అని అన్నారు. మండల బీజేపీ నాయకులును, కార్యకర్తలను గాని ఎప్పుడూ కూడా టీడీపీ నాయకులు చులకనగా చూడరు అని అన్నారు.
ఒక కుటుంబంలో సమస్యలు ఉండక మానవు.పెద్ద నాయకుల సమన్వయం తో సరిచేసుకోవాలి కాని అసత్య ఆరోపణలు సరికాదని కూటమి నాయకులు పూర్తిగా ఖండించారు. ప్రతిపక్షంలో ఉన్న రోజుల నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకులు



చలపతిరావు, పెదబాబు అని ఇటువంటి వారిపై సివిల్ సప్లై, మట్టి మాఫియా, సీయం రీలీఫ్ ఫండ్ విషయంలో అక్రమాలకు పాల్పడుతున్నారని బీజేపీ నాయకులు ఆరోపించడం సరికాదని అన్నారు. తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఇటువంటి చర్యలకు ఎప్పుడూ పాల్పడదు. వ్యక్తిగత కక్షలను పార్టీకి ఆపాదించిపార్టీపరువు తీయడం సరికాదని అన్నారు. పార్టీ అధిష్టానం అంతర్గతంగా జరిగే అన్ని విషయాలను పరిశీలిస్తుంది. పార్టీ ఆదేశాలను ధిక్కరించే వారిపై కూడా తగిన చర్యలు తీసుకొనడానికి వెనకాడ బోదని, కూటమి ప్రభుత్వమేఅజెండాగామైత్రిబంధంకొనసాగుతుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ధర్మాజీగూడెం గ్రామపార్టీ అధ్యక్షులు పాతూరి శ్రీనివాసరావు, నాయకులు గజ్జా వెంకటేశ్వరరావు, తాళం సోంబాబు, చిలుకబత్తుల ప్రభాకర్ రావు, పామర్తి వెంకటేశ్వరరావు, కర్రి మురళి, పరిమి శాంతయ్య, మాకే సంగీత తదితరులు పాల్గొన్నారు

# మేడమల్లి. పెంచలయ్య నాయుడు ప్రథమ వర్ధంతి అన్న సంతర్పణ





ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి చెన్నై హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని కెనరా బ్యాంక్ పక్కన ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం వారి బృందం ఆధ్వర్యంలో 19-04-25న ఓబులవారిపల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీ నగరం నందు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం శాసన్న గారి పల్లె వాస్తవ్యులు కీర్తిశేషులు మేడమల్లి. పెంచలయ్య నాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి ధర్మపత్నిసతీమణిశ్రీమతి మేడమల్లి వెంకటసుబ్బమ్మ, కుమారులు మేడమల్లి వెంకటేష్ నాయుడు, మేడ మల్లి శ్రీనివాసులు నాయుడు మరియు వారి కోడలు మేడమల్లి. గ్రీష్మ నాయుడు మేడమల్లి. హేమలతా నాయుడు మరియు వారి మనవడు మేడమల్లి . దేవాన్ష్, మరియు వారి మనవరాళ్లు: మేడ మల్లి నికిత శ్రీ మరియు వారి కుమార్తెలు దారూరి. శాంతి కుమారి, యద్దాలపల్లి. రాధా లింగుట్ల. రమాదేవి మరియు వారి అల్లుళ్లు: దారూరి సురేష్ నాయుడు, యద్దులపల్లి. నరసింహులు నాయుడు, లింగట్ల నాగయ్య నాయుడు అందరూ కలిసి జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 19.04.25 అందరికీ ఉదయం అల్పాహార, టిఫిన్, పొంగలి వడ, చట్నీ సాంబార్, మరియు పుల్కా అన్నం, మధ్యాహ్నం వెజిటబుల్ కలర్ రైస్, గోంగూర, పెరుగు పచ్చడి, ఉల్లిగడ్డ కుర్మా, వైట్ రైస్, సాంబార్, రసం, మజ్జిగ, అరటిపండు , కారా గార తో మధ్యాహ్నం 12:30 గంటల నుండి మూడు గంటల వరకు ప్రత్యేక అన్నదాన కార్యక్రమం జరిపించారు ఆ దారిని వెళ్లే చిరు వ్యాపారులు, పాద చారులు మొదలైన వారందరూ ఆకలి తీర్చుకున్నారు కీర్తిశేషులు మేడమల్లి పెంచలయ్య నాయుడు వారి కుటుంబానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతూ కీర్తిశేషులు మేడమల్లి పెంచలయ్య వారికి ప్రత్యేకమైన నివాళులు తెలియజేస్తూ ముక్కోటి దేవతల ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లవేళలా జీవితకాలమంత ఉండాలని తోడుగా ఉండాలని ప్రత్యేకంగా జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు తెలిపారు.

# జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు




ఏప్రిల్ 19 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) చింతపల్లి మండలంలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని జయ గార్డెన్స్ లో గోడకొండ్ల, పోలేపల్లి రాంనగర్, మాల్ . విటీ .నగర్ వాహనదారులకు, వారి తల్లిదండ్రులకు ,డ్రైవర్లకు , గ్రామ ప్రజలకు నల్లగొండ జిల్లా పోలీస్ కళా బృందం కళాకారులచే అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎస్సై బి యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అదేవిధంగా ప్రాణాపాయంలో ఉన్న వారిని రక్షించాలని ,108 కి ఫోన్ చేయాలని, గుండెపోటు ఉన్నవారికి తక్షణమే సిపిఆర్ చేయాలని, దీనిపై ప్రజలకు అవగాహన ఉండాలని చింతపల్లి ఎస్సై బి .యాదయ్య, జాగృతి కళాకారులు అవగాహన కల్పించారు .ప్రతి వాహనదారుడు నియమాలు తెలుసుకొని ఉండాలని టు వీలర్ వాళ్ళు హెల్మెట్ పెట్టుకోవాలని, అదేవిధంగా వాహనదారులు ఇండికేటర్ తో పాటు కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని ,అదేవిధంగా అతివేగంతో వాహనం నడపరాదని వారు ప్రజలకు సూచించారు. వాహనదారునికి ఏమన్నా జరిగితే ఇంటి దగ్గర కుటుంబం ఎదురుచూస్తుందని ఆ విషయం తెలుసుకొని వాహనాలను సురక్షితంగా నడుపుకోవాలని వారు సూచించారు .ఇట్టి సదస్సు నిర్వహించినందుకు పోలేపల్లి రాంనగర్ మాజీ ఎంపీటీసీ లు మునుకుంట్ల.శేఖర్ గౌడ్ ,వసంత్, వన మైసమ్మ గుడి చైర్మన్ సిద్ధగోని. కృష్ణ గౌడ్ , మాజీ సర్పంచ్ జంగయ్య గౌడ్ ,చింతపల్లి ఎస్సై బి. యాదయ్యను, కళాబృందాన్ని అభినందించారు వివిధ గ్రామాల ప్రజలు, వాహనదారులు ,డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది సైదులు తదితరులు ఉన్నారు.

# కరీంనగర్ టు వీలర్స్ మెకానిక్స్ సంఘం 20 వ వార్షికోత్సవ వేడుకలు




కరీంనగర్ జిల్లా జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19 కరీంనగర్ జిల్లా కేంద్రంలో శనివారం బైపాస్ లోని మన మెకానిక్ భవనంలో కరీంనగర్ టు వీలర్స్ మెకానిక్స్ సంఘం అధ్యక్షుడు తిప్పర్తి శ్రీనివాసా చారి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా సమావేశ భవనానికి చేరుకున్నారు. 20 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్డీవో మహేశ్వర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా పురమల్ల శ్రీనివాస్, లేబర్ ఆఫీసర్ హరిఫ్,గౌరవ అధ్యక్షులు గజ్జల స్వామి హాజరయ్యారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు మాట్లాడుతూ గడిచిన 20 సంవత్సరాల నుంచి వెల్లి అనేక కష్టనష్టాలకు ఓర్చుకుని కులమతాలకతీతంగా మెకానిక్ సోదరులందరం అన్యోన్యతగా మెలుగుతూ మన హక్కులను సాధించుకుంటూ సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకెళ్తూ అంచలంచలుగా సంఘాన్ని ఎదిగేలాగా చేశామని, 20 సంవత్సరాల ఈ ప్రయాణంలో అనేక ఆటుపోటులను తట్టుకొని నిలబడ్డ సంఘానికి, సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. బి.ఎస్ నాలుగు బైక్స్ పై పని చేసిన మనకు బి.ఎస్ ఆరు బైక్స్ వచ్చినక కొంత ఇబ్బందులను ఎదుర్కొన్నామని అయినప్పటికీ దీటుగా ఈ రంగంలో రాణిస్తున్న వారిని అభినందించారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ మెకానిక్ కార్మికులు ఎవరైతే ఉన్నారో వాళ్లు లేబర్ కార్డు, ఈ-శ్రమ్ కార్డు, రిజిస్ట్రేషన్ చేసుకుని ఏదైనా ప్రమాదవశాత్తు పని ప్రదేశంలో గాయపడినట్లయితే ఇన్సూరెన్స్ లు ప్రభుత్వం నుంచి వారి కుటుంబ సభ్యులకు చేరుతుందని ఆ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ధర్మారం కి చెందిన మెకానిక్ కార్మికునికి ప్రమాదవశాత్తు గాయపడగా అతనికి సంఘం తరుపున ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే అన్ని రకాల టు వీలర్ కంపెనీల స్టాల్స్ ఎక్సిబిషన్ మరియు స్పెషల్ టు టూల్స్ ప్రదర్శనను తిలకించారు.ఈ కార్యక్రమంలో అన్ని జిల్లా మండల కేంద్రాల నుండి మెకానిక్స్ పాల్గొన్నారు..

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



చొప్పదండి(జనసముద్రం న్యూస్): ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యము అమ్మి మద్దతు ధర పొందాలని మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండలంలోని ముప్పిడిపల్లి, కోట్ల నరసింహులపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. చొప్పదండి నియోజకవర్గంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలులో సమస్యలు ఏర్పడితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తప్ప తాలు లేకుండా రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, దోర్నాల శ్రీనివాసరెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం





జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్ 19 చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ రాంబాబు ఆధ్వర్యంలో జరిగింది.

ప్రజలు మరియు కూటమి నాయకుల సహకారంతో నగర పంచాయతీ కార్యాలయం నుండి గురుభట్లగూడెం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

రోడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ,కాచి, చల్లార్చిన నీటిని తాగాలని, దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూటమి నాయకులు అన్నారు

ఈ కార్యక్రమంలో చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం,మాజీ సర్పంచ్ చిట్లూరి ధర్మరాజు, ఐటీడిపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడా అనీష్ నాయకులు మన్యం సత్తిబాబు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# పేదల పాలిట ఆపన్న హస్తం సీఎం సహాయనిధి..! : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 19, వెల్దుర్తి :

ఆపదలో ఉన్న పేద ప్రజల పాలిట ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి అని మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తి క్యాంప్ కార్యాలయంలో 33 మంది లబ్ధిదారులకు రూ. 30 లక్షల 72 వేలు విలువ చేసే నగదు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆయన కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 10 నెలల్లో ప్రజారంజక పాలనను అందిస్తుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ.., వారికి ఆర్థిక చేయూతను అందజేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు చక్రధర్ పై ఫైర్ అయిన ఘంటా సాయి



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్19

బిజెపి పార్టీలో ఫేమస్ అవ్వాలని ఈ కుట్ర చేస్తున్నాడు..

నిన్నటి సోషల్ మీడియాలో మండల పార్టీ అధ్యక్షులు చలపతి మీద వచ్చిన ఆరోపణల వెనుక కుట్ర దాగి ఉందని లింగపాలెం మండలంలోని మఠం గూడెం నాయకులు ఘంటా సాయి అన్నారు. పార్టీలో ఉన్న నాయకులు మీద కుట్రలు చేస్తే చిన్న పిల్లలు కూడా నమ్మే పరిస్థితి లేదని ఆరోపించారు.

చక్రధర్ రావు కొందరి కుట్రలో బాగమయ్యాడు...

మండల పార్టీ అధ్యక్షులు చలపతి పార్టీని మంచిగా తీసుకువెళ్లే వ్యక్తి. అలాంటి వ్యక్తులు మీద బురద జల్లి తన స్వార్థం కోసం పబ్బం గడుపుకోవటం మంచిది కాదని అన్నారు...

నిజాయతీగా డబ్బులు సంపాదించి పార్టీ కార్యక్రమాలకు ఖర్చు పెట్టే వ్యక్తి పెదబాబు అన్నారు...

అలాంటి వ్యక్తులు మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తే పార్టీ ఊరుకోదు...

ఏదయినా నీ దగ్గర ఆధారాలు ఉంటే నిరూపించూ... అంతే గాని పార్టీ కోసం కష్టపడే వ్యక్తులు మీద ఆరోపణలు చేస్తే ఊరుకోము... మండల పార్టీ అధ్యక్షులు చలపతి మీద కుట్రలు, పెద బాబు మీద అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని టిడిపి కార్యకర్తలు అందరూ గ్రహించాలని ఘంటా సాయి విలేకరులకు తెలియజేశారు.

# 16వ ఆర్థిక సంఘంలో పోలూరుకి స్థానం

## రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాచర్ల ఎమ్మెల్యే కీ కృతజ్ఞతలు తెలిపిన మాచర్ల మునిసిపల్ చైర్పర్సన్.



పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 19.

మాచర్ల, ఏప్రిల్ 19: 16వ ఆర్థిక సంఘంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావుకు స్థానం లభించినట్లు శనివారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం మీద 101 మున్సిపల్ చైర్మన్ లు ఉండగా అందులో మాచర్ల మున్సిపాలిటీకి స్థానం దక్కడం గమనార్హం అన్నారు. సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే దూలకంటి బ్రహ్మారెడ్డి ఆశీస్సులతో 16వ ఆర్థిక సంఘంలో చోటు దక్కినట్లు ఆయన పేర్కొన్నారు. ఈనెల 15వ తేదీన తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి హాజరైనట్లు తెలిపారు. సమావేశంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల నిష్పత్తి ప్రకారం ఆర్థిక సంఘం నుంచి నిధులను కేటాయించాలని ఆర్థిక సంఘం ప్రతినిధులకు సూచించినట్లు పేర్కొన్నారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా మాచర్ల, పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ లకు చోటు దక్కిందన్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని స్థానిక కార్యాలయంలో చైర్మన్ పోలూరి నరసింహారావుకు అభినందనలు తెలిపి పలువురు కౌన్సిలర్లు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# "రన్ ఫర్ జీసస్" ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి




జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 19, మాచర్ల.

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని పార్క్ సెంటర్ లో నూతన్ చర్చ్ వద్ద "రన్ ఫర్ జీసస్ "అనే ర్యాలీ కార్యక్రమం శనివారం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాచర్లనియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తో పాటు మాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు , మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సువార్త సమాఖ్య ర్యాలీ.. రన్ ఫర్ జీసస్..

లింగపాలెం, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19
లింగపాలెం శనివారం మన్నాచర్చి వారి ఆధ్వర్యంలో సంఘ కాపరి పాస్టర్ కమలాకర్ అధ్యక్షతన ప్రముఖ క్రైస్తవ ఆరాధన టివి ఛానల్ వారు గత దశాబ్ద కాలంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వినూత్న సువార్త సమైక్య ర్యాలి 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లింగపాలెం ప్రధాన సెంటర్ మొదలుకొని మండల కార్యాలయం, గొల్లగూడెం, రెడ్డిబజారు,సింగగూడెం, తదితర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించి ఏసుక్రీస్తు ను గురించిన సువార్తను ప్రకటించారు.
ఈ కార్యక్రమంలో లింగపాలెం మన్నాచర్చి సంఘ కాపరి




పాస్టర్ కమలాకర్ మరియు సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రొండి ఆంజనేయులు



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 19, వెల్దుర్తి.
అభివృద్ధికి ఆద్యుడు, సంక్షేమానికి ఆరాధ్యుడు 75 వసంతాలుగా వెలుగొందుతోన్న చంద్రుడు! తెలుగు వారి గుండె గుడిలో కొలువైన నిండు దైవానికివే జన్మదిన వందనాలు అని వెల్దుర్తి మండల యూనిట్ ఇన్చార్జ్ రొండి ఆంజినేయులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఆయన మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంజినేయులు(ఎంఏ,. ఎల్ ఎల్ బి) అన్నారు.

## ఎక్సలెంట్ స్కూల్ నందు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

జనసముద్రం న్యూస్,పినపాక, ఏప్రిల్ 19.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ నందు గల ఎక్సలెంట్ భాషా హై స్కూల్ నందు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలను ఛైర్మన్ యూసఫ్ షరీఫ్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాధమిక విద్య చాలా ముఖ్యమైనదని, చదివే ప్రతి అంశం పట్ల పూర్తి అవగాహనతో పరిశీలన చేసి, అర్థం చేసుకుంటూ చదవాలని, తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వార్షిక పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని-విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. విద్యార్థినుల




సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ వేడుకలలో ఎక్సలెంట్ విద్య సంస్థల కరెస్పాండెంట్ ఖాదర్ ,డైరెక్టర్లు యాకూబ్ షరీఫ్, నర్సా రెడ్డి , బండారు నరేంద్ర , ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దర్గా నూతన కమిటీ ఎన్నిక



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19: డిండి :
నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనకాల గల హజ్రత్ ఖాజా సయ్యద్ షా యూసుపోద్దీవ్ దర్గా నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికకు దర్గా పీఠాధిపతులు హజరత్ కాజా సయ్యద్ షా షర్ఫోద్దిన్ ముఖ్యఅతిథిగా హాజరైనారు.దర్గా కమిటీ అధ్యక్షులుగా బాబా షర్ఫుద్దీన్,ప్రధాన కార్యదర్శిగా బల్మూరి వెంకటయ్య తోపాటు ఆరుగురిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ దర్గా అభివృద్ధి కొరకై ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పీఠాధిపతులు,దర్గా సభ్యులు శాలువాతో సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.

## ముచ్చటగా మూడవసారి ప్రగడవరం గ్రామపంచాయతీ గ్రామ కమిటీ కి తాళ్లూరి చినబాబు

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్19
ఏకగ్రీవంగా తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి చిన్న బాబు ఎన్నికైన నియమా పత్రాన్ని అందజేస్తున్న చింతలపూడి సీనియర్ నాయకులు జగ్గవరపు ముత్తారెడ్డి మాజీ ఎంపీటీసీ రాజా రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మాటూరి వెంకటరామయ్య మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు



## మాధవరం అరుణదేవి మృతి బాధాకరం: మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19: డిండి :-
నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన డిండి వ్యవసాయ మార్కెట్ పిఏసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు తల్లి మాధవరం అరుణదేవి మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.హైదరాబాదులోని హస్తినాపురంలో శనివారం అరుణదేవి మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుణదేవి ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాధవరం సునీత,మాధవరం జనార్దన్ రావు,బిఆర్ఎస్ డిండి మండల పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు,డిండి పట్టణ పార్టీ అధ్యక్షులు గిరమోని శ్రీను,పున్న లింగమయ్య,గుర్రం సురేష్,కాసుల ఐలేష్ చారి,పున్న లక్ష్మణ్,విద్యార్థి నాయకులు అశోక్ యాదవ్,మండల కార్యదర్శి గొడుగు వెంకటయ్య యాదవ్,వెంగల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జూలకంటి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 19, వెల్దుర్తి.
మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని వెల్దుర్తి లోని ఆయన నివాసంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. అనంతరం కాసేపు నియోజకవర్గం పరిధిలోని పరిస్థితులను గూర్చి ముచ్చటించారు.



## ముందస్తు అడ్మిషన్లు చేపట్టిన విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**- కార్పొరేట్ విద్యా మాఫియాను బట్ట బయలు చేయండి.**
**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ హెచ్చరిక**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 19
మహబూబాబాద్ జిల్లావిద్యను సేవగా భావించాల్సిన చోట, దాన్ని వ్యాపారంగా మలిచిన కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యజమానుల అకృత్యాలపై పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముందస్తు అడ్మిషన్ల పేరిట తల్లిదండ్రులపై మానసిక ఒత్తిడి తేవడం, వేల రూపాయలువసూలుచేయడంసర్వసాధారణమైందని, దీనికి వెంటనే చెక్ వేయకపోతే "విద్యా వ్యవస్థే మునుగిపోతుంద"ని హెచ్చరించారు.

**విద్యా వ్యవస్థను హరిస్తున్న డబ్బు పిశాచాలు!**
మహబూబాబాద్ జిల్లాలోని కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులపై ప్రేమకంటే లాభాలపై ప్రేమ ఎక్కువగా చూపుతున్నాయి. లక్షలు ఖర్చు చేసి బ్లూ అండ్ వైట్ యూనిఫార్ములతో విద్యా దేవతని పూజిస్తామన్న చాట్లు చూపిస్తూ - వెనుకటి రూములో మాత్రం "ఎంత అడ్మిషన్, అంతే కమీషన్" అనే ఆట ఆడుకుంటున్నారు. బానోత్ దేవేందర్ తీవ్రంగా స్పందిస్తూ, "ఇది విద్యా వ్యాపారం కాదు, ఇది విద్యా మాఫియా!" అంటూ మండిపడ్డారు.
ఫ్లెక్సీలు పెట్టి మాయమాటలు తల్లిదండ్రుల నమ్మకాన్ని వాడుకుంటున్న కార్పొరేట్ పాఠశాలలు!
ప్రజల ఆస్తులను ఏలేలా ఆడుకుంటున్న కార్పొరేట్ విద్యాసంస్థలు, ఫ్లెక్సీలు, కరపత్రాలతో ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను మభ్యపెడుతున్నాయి. "ఇంటర్నేషనల్ స్టాండర్డ్", "ఐఐటి ఫౌండేషన్", "బృహత్ క్యాంపస్" అంటూ జార్చే మాటల వెనుక నిజమైన లక్ష్యం - ఆర్థిక దోపిడీ! బానోత్ దేవేందర్ వీరిఅసలుస్వరూపాన్నిబహిర్గతంచేస్తూ,ప్రజలముందు ఈ'బ్రాండెడ్‌మోసగాళ్ల'నునిలబెట్టాలనిపిలుపునిచ్చారు **.తక్షణమే గుర్తింపు రద్దు చేయాలి,అధికారుల పట్ల హెచ్చరిక.**
పిడిఎస్యు జిల్లా కమిటీ, డీఈఓ, ఎంఈఓ, జిల్లా కలెక్టర్‌లను డైరెక్ట్‌గా ఉద్దేశిస్తూ, బానోత్ దేవేందర్ ప్రశ్నించారు - "ఇదంతా మీ కళ్ల ముందు జరుగుతుంటే, మీరు మూగవాడులా ఎందుకు?" విద్యా శాఖ అధికారులపై చురకలు వేస్తూ, తక్షణమే స్పందించకపోతే పిడిఎస్యు రోడ్డెక్కే దిశగా సన్నద్ధమవుతుందని హెచ్చరించారు.

**విద్యార్థులపై ప్రేమ కాదు - తల్లిదండ్రుల జేబులపై ప్రేమ!**
బానోత్ దేవేందర్ మాటల్లో - "ఇవాళి కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తు గురించి కాదు, తల్లిదండ్రుల బ్యాలెన్స్ గురించి ఆలోచిస్తుంటాయి. ఒక్కో అడ్మిషన్ వెనుక లక్షల్లో లావాదేవీలు, కోటేషన్లు, డొనేషన్ల బేరాలు జరిగిపోతున్నాయి. ఇది విద్యా వ్యవస్థను పరిపాలించే పాలకులకు మచ్చుతునకగానైనా కనిపించడం లేదా?" అంటూ ఘాటుగా ప్రశ్నించారు.



# అదనపు కట్నం తేవాలంటూ వేధింపులు.

## కేసు నమోదు చేసిన జమ్మికుంట టౌన్ సి.ఐ.

జనసముద్రం న్యూస్
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి:19 ఏప్రిల్

తేదీ: 19- 4 - 2025 రోజున ఫిర్యాది అయిన కన్నమాల స్వర్ణలత భర్త: సాయిరాం వయసు: 29 కులము: ఎస్సీ మాల గ్రామం: కొత్తపల్లి అను ఆమె జమ్మికుంట పోలీస్ స్టేషన్ కి వచ్చి తనకి 2023లో భూపాలపల్లికి చెందిన కన్నమాల సాయిరాం తండ్రి: అనంత రాములు వయసు: 30 కులము: ఎస్సీ మాల అనునాథడితో వివాహం జరిగిందని కట్నంగా 25 లక్షలు మరియు రెండు తులాల బంగారం పెట్టినారని అయినా కూడా పెళ్లి అయిన రెండు నెలల తర్వాత నుండి తనని అదనపు కట్నం తేవాలంటూ తన భర్త సాయిరాం రోజు తాగి వచ్చి తిడుతూ కొడుతూ ఉండేవాడని తెలిపారు. మరియు తన అత్త అయిన కన్నమాల ఆదిలక్ష్మి వైఫ్ ఆఫ్ అనంత రాములు అనునామే నువ్వు కట్నం తక్కువ తీసుకొచ్చావని మరియు వాళ్ళ మామ కన్నమాల అనంత రాములు మరియు తన బావ అయినా కన్నమాల రాము మరియు తోటి ఆరాలు అయినటువంటి మౌనిక మరియు తన ఆడపడుచు అయిన మేక శరణ్య మరియు అశోక్ అందరూ కలిసి తనని అదనంగా ఐదు లక్షలు కట్నం తేవాలంటూ మానసికంగా మరియు శారీరకంగా హింసిస్తున్నారని దరఖాస్తు చేశారు.

దరఖాస్తు ఇవ్వగా కన్నమాల సాయిరాం మరియు కన్నమాల ఆదిలక్ష్మి మరియు కన్నమాల అనంత రాములు మరియు రాము మరియు మౌనిక మేక శరణ్య మరియు మేక అశోక్ లపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట (టౌన్) సి.ఐ వరంగంటి రవి తెలిపారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి - మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19

మహబూబాబాద్పార్లమెంట్నర్సంపేటనియోజకవర్గం భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం భూభారతిచట్టం తీసుకువచ్చిందని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అన్నారు. శనివారం దుగ్గొండి మండలకేంద్రంలోని రైతు వేదికలో మండల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి , జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా దేవి , అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంధ్య రాణి గార్లతో కలసి పాల్గొన్నారు...

ఈ సమావేశంలో ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ
భూముల విషయంలో ఎలాంటి సమస్యలు ఏర్పడినా పరిష్కరించుకోవడానికి భూభారతి ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. భూమి విలువ రూ.5 లక్షల లోపు ఉన్న పక్షంలో ఆర్డీవో స్థాయి, అంతకంటే పైగా ఉన్న పక్షంలో కలెక్టర్ స్థాయి అధికారులు సమస్యను పరిష్కరించడానికి అవకాశం కల్పించారని తెలిపారు. సమస్య పరిష్కారం కాలేదని రైతులుభావిస్తే అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే ల్యాండ్ ట్రిబ్యునల్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డులను నోటీసు బోర్డు పై ప్రచురిస్తారని అన్నారు. ధరణి పోర్టల్ లో అనేక తప్పులు ఉన్నాయని భూ భారతిలో ఎలాంటి తప్పులు దొర్లకుండారైతులకు సరైన న్యాయం చేకూరుస్తామని అన్నారు.

దానికంటే ముందు దుగ్గొండి మండల కేంద్రంలో భారీ ర్యాలీగా వచ్చారు.గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు...

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, రెవెన్యూ డివిజనల్ అధికారిని ఉమారాణి,మండల స్పెషల్ ఆఫీసర్ అనురాధ, తహసీల్దార్ రవిచంద్రా రెడ్డి, ఎంపీడీఓ అరుంధతి, ఏఓ మాధవి,ఎంపీవో శ్రీధర్ గౌడ్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష

జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 19:

జైపూర్ మండల గ్రామపంచాయతీ కార్యదర్శులతో జైపూర్ ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు శనివారం రోజున పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సర్వే నిర్వహించి మంగళవారం వరకు అర్హుల జాబితాను తయారు చేయాలని, గ్రామాలలో ఉన్న పశువులు నీరు త్రాగే నీటి తొట్టెలను శుభ్రం చేసివాటిలోనీరునింపాలని, గ్రామాల్లో ఏర్పాటుచేసిన చలివేంద్రముల వద్ద నీరు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్న గ్రోత్ మానిటర్ స్పెషల్ డ్రైవ్ నందు పాల్గొనిగ్రామపంచాయతీకార్యదర్శులుపరిశీలించాలని, పంచాయతీ కార్యదర్శులు స్వచ్ఛ భారత్ మిషన్





అకాడమీ నందు ఓడిఎఫ్ ప్లస్ కోర్సు పూర్తి చేసి సర్టిఫికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని, ఇందిరమ్మఇండ్ల లిస్టులో ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ, ఫైనల్ లిస్టులు తయారు చేసుకోవాలని, భూభారతి పై అవగాహన సదస్సుకు మీ గ్రామ పంచాయతీ నుండి ఎక్కువ మొత్తంలో రైతులు ప్రజలు హాజరయ్యే విధంగా చూడాలని, ఫుడ్ సెక్యూరిటీ కార్డుల వెరిఫికేషన్ పూర్తిచేయాలని,ఈనెల 24వ తేదీన పంచాయతీరాజ్ దినోత్సవం అన్ని గ్రామ పంచాయతీలలో ఘనంగా నిర్వహించాలని గ్రామసభ నిర్వహించి ఫోటోలు అప్లోడ్ చేయాలని, ల్యాండ్ రెగ్యులరైజేషన్ లాగిన్ లో పెండింగ్ లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపిఒ,గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న మైక్రో ఫైనాన్స్

**- జలగలా పీడిస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలను మూసివేయాలి.**
**- పెద మహిళలకు ఉచితంగా రుణాలు అందించాలి...**
**- బ్యాంకు షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస పథకాన్ని వర్తింపజేయాలి**
**- గ్రామ సమైక్యల ద్వారా మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించాలి...**
**- విలేకరుల సమావేశంలో కెవిపిఎస్ నాయకులు డిమాండ్**



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 19:

సామాన్య ప్రజలను మైక్రో ఫైనాన్స్ సంస్థ లు నడ్డి విరుస్తున్నయనీ ఆటువంటి మైక్రో ఫైనాన్స్ సంస్థలను మూసివేయాలని, ఆ సంస్థల వల్ల అనేకమంది పేద మహిళలు అభాసపాలై ఆత్మహత్యలేశరణ్యంగాచనిపోవడం జరుగుతుందని, కెవిపిఎస్ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ కె వి పి ఎస్ సి మండల కార్యదర్శి గార్లపాటి రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన బోనకల్ లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మైక్రో ఫైనాన్స్ సంస్థలు పుట్టగొడుగుల పుట్టకొచ్చాయని వెంటనే వాటిపై కొరడా రులోపించి ప్రభుత్వం సుమోటోగా తీసుకొని ఆ సంస్థలను మూసివేయాలనివారు తెలిపారు. అట్టి సంస్థ లను మూసి వేసే బాధ్యత అధికారులకు అప్పజెప్పాలని వారు తెలిపారు. పల్లెలలో పెన్ను భూతముల పట్టిపీడిస్తున్న ఈ మైక్రోఫైనన్స్ సంస్థలు వైపు అమాయకులు ప్రజలు వెళ్లకుండా డ్వాక్రా గ్రామ సమైక్యల ద్వారా పల్లెల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మహిళలను చైతన్య పరచాలని వారు డిమాండ్ చేశారు. అనేకమంది దళిత బిడ్డలు, నిరుపేద కుటుంబాలు రోడ్డున పడి ఏమి చేయలేని దిక్కుతోచని స్థితిలో అభాగ్యులవుతున్నారని దీన్ని వెంటనే ప్రభుత్వం స్పందించి అట్టి కుటుంబాలు ఆదుకోవాలి అన్నారు. అంతే కాకుండా పేద మహిళలకు ఉచిత రుణాలు అందించాలని డ్వాక్రా గ్రూపుల ద్వారా అనేకమైన రుణాలు పూర్తిస్థాయిలో వడ్డీ లేకుండా నేరుగా బ్యాంకులు ద్వారా మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ఎటువంటి బ్యాంకు షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రుణాలు మంజూరు చేసి, తద్వారా పేద కుటుంబాల అభ్యున్నతికి పాటుపడాలని వారు కోరారు. ఆర్థికంగా వెనకబడినటువంటి పేదలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో కెవిపిఎస్ నాయకులు నోముల పుల్లయ్య, ఏసుపోగు బాబు, మండల అధ్యక్షులు మంద సత్యానంద, బంక శీను, తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో యూత్ ఎకో క్లబ్ కార్యక్రమం

**-ప్రతి ఒక్కరు చెట్ల పెంపకం చేపట్టాలి.**

**-ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్:- నారాయణరెడ్డి**



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19: డిండి :-

నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి)డిండి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో పిఎమ్ శ్రీ పథకంలో బాగంగా శనివారం యూత్ ఎకో క్లబ్ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో చెట్లను సంరక్షించే బాధ్యత,పర్యావరణం పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా యూత్ ఎకో ప్రోగ్రాం ఇంచార్జ్ డా"శ్యాంసుందర్ పాఠశాల ఆవరణలో ఉన్న రావిచెట్టుకు పచ్చని రిబ్బన్ కట్టి,విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల చేత చెట్టుకు రాఖీలను కట్టించి,చెట్ల సంరక్షణ మనందరి బాధ్యత అని విద్యార్థులకు గుర్తుచేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డి.నారాయణరెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరూ చెట్లను సంరక్షించే బాధ్యత,పర్యావరణం పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.చెట్లను పెంచడం వలన వచ్చే ఉపయోగాలు,వాటిని కాపాడుకోకపోతే కలిగే నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు.ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకం పై బాధ్యత వహించి,చెట్ల పెంపకం చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత,రమా,జగన్నాద్, వెంకటేశ్వర్లు,విజయ్,ఇమ్మడి చెన్నయ్య,పాత్లావత్ రవి, బాలకృష్ణ,సోమయ్య,పి.డి రవి,సందీప్,రాజు,శ్రీను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జనసముద్రం న్యూస్ జైపూర్ ఏప్రిల్ 19:

శ్రీ సరస్వతి శిశు మందిర్ కృష్ణ కాలనీలో 1998 నుండి 2007 వరకు గల పది సంవత్సరాలలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. పది బ్యాచ్ల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పినగురువులనుపూర్వవిద్యార్థులుఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పదేళ్ల తమ పాఠశాల జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ ఆనందంతో మునిగిపోయారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఆచార్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ.. శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలు సంస్కృతికి నిలయాలని, ఇక్కడ విద్యను అభ్యసించిన విద్యార్థులు సమాజంలో సంస్కృతిని కాపాడటానికి ముందుంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గురువులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రత్నం కృష్ణ కిషోర్ ని పరామర్శించిన ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ నాయక్ డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 19

మహబూబాబాద్ జిల్లా నియోజకవర్గం ఎమ్మెల్యే వరంగల్ లో గార్డియన్ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల ఎదల్ల యాదవ్ రెడ్డి అల్లుడు వరంగల్ కాశీబుగ్గ కు చెందిన రత్నం కృష్ణ కిషోర్ ఆదివారం యాక్సిడెంట్ అవ్వగా వరంగల్ గార్డియన్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ నేరుగా ఆసుపత్రికి వెళ్లి కృష్ణ కిషోర్ కు పరామర్శించారు.

అనంతరం డాక్టర్ తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని కోరారు.
వారితో పాటు మహబూబాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మం ప్రవీణ్ కుమార్ ఉన్నారు

# 100 కు డయల్ చేస్తే తక్షణమే పోలీస్ సహాయం..

**- రాఘవపూర్ లో డీజే సౌండ్ పొల్యూషన్ పై 100 కు డయల్ చేసి 2 గంటలైనా స్పందించని బసంతనగర్ పోలీసులు**






జనసముద్రం న్యూస్ :ఏప్రిల్ 19 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పెద్దపల్లి మండలం లోని రాఘవపూర్ గ్రామంలో తేదీ :18 ఏప్రిల్ 2025 రోజున 3 వ వార్డులోని గొల్లవాడ వీధిలో బొడ్డు మల్లయ్య కూతురు పెళ్లి అయినా సందర్భంగా రాత్రి 7:20 నిమిషాల అప్పగింతలలో ఆటపాటలతో మొదలైన పెద్దగా పెట్టిన డిజె సౌండ్ పొల్యూషన్ కారణంగా ఆ వీధిలో శబ్ద కాలుష్యం ఏర్పడింది. సహ చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ ప్రెస్ రిపోర్టర్ అయిన బొబ్బిలి సత్యనారాయణ ఆ రోజు రాత్రి 8:01 నిమిషానికి 100 కు డయల్ చేయగా స్పందించిన సిబ్బంది సంబంధిత పరిధిలోని బసంత నగర్ పోలీసులకు సమాచారాన్ని అందించారు. బసంత నగర్ పోలీస్ స్టేషన్ నుంచి వెంకటేష్ అనే కానిస్టేబుల్ ఫోన్ చేసి వస్తాం అని చెప్పారు. ఆ తర్వాత సమయం 38 నిమిషాలు అయినా రాలేదని మళ్లీ బొబ్బిలి సత్యనారాయణ 100 కు డయల్ చేసి ఫిర్యాదు చేశారు. బసంత్ నగర్ పోలీస్ సిబ్బంది రావడం లేదని మళ్లీ 100 కు ఫోన్ చేసి ఒక గంట అవుతుందని ఫిర్యాదు చేయగా ఏ పోలీసులు రావడంలేదని ఫిర్యాదు చేశారు. ఇలా ఫిర్యాదు చేసి 2 గంటలు అయినా కూడా బసంత్ నగర్ పోలీస్ శాఖ వారు 100 డయల్ చేసిన ఫిర్యాదు పై తక్షణ సహాయం అందించలేదు. 2 గంటల తర్వాత డిజె సౌండ్ వారు వెళ్ళిపోయాక బసంత్ నగర్ పోలీసులు ఫోన్ ద్వారా వస్తున్నామని దేవునిపల్లి గ్రామ సమీపానికి వచ్చామని చెప్పడంతో బొబ్బిలి సత్యనారాయణ డీజే సౌండ్ వారు వెళ్ళిపోయారని 2 గంటల ఆలస్యం చేశారని వారితో సంభాషించారు. ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ 100కు డయల్ చేస్తే స్పందించే ప్రత్యేక టీం వసంత నగర్ పోలీస్ స్టేషన్ లో లేదా ? తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడైనా 100కు డయల్ చేయగా కనీసం 10 నిమిషాల నుండి 30 నిమిషాలలో 30 నిమిషాలలో పోలీసులు ఆ సంఘటన స్థలం లో ఉంటారని తెలియజేస్తూ, పోలీస్ శాఖ జిల్లా ఉన్నతాధికారులు పలు సందర్భాల్లో డిజె సౌండ్ లపై ఆంక్షలు గురించి అనుమతులు లేకుండా ఎలాంటి డిజె సౌండ్ పెట్టరాదని తెలియజేసిన అసలు డీజే లు పెట్టరాదని ఆదేశాలు జారీ చేసిన క్షేత్రస్థాయిలో బసంత్ నగర్ పోలీసులు ఫిర్యాదుపై స్పందించడం లేదని ఒక ప్రెస్ రిపోర్టర్ ఆ వీధిలో డీజే సౌండ్ శబ్ద కాలుష్యం కారణంగా ఇబ్బంది ఏర్పడుతుందని తెలియజేసిన స్పందించకపోతే సామాన్య ప్రజలకు ఎలా స్పందిస్తారని బసంత నగర్ పోలీస్ స్టేషన్ పోలీసుల విధుల నిబద్ధత తీరు పై అలసత్వంపై అసహనాన్ని వ్యక్తం చేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram